بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم      نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ      وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly
**BADAR**
Qadian
**Telugu**

సంపుటి 3
సంచిక 33
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

16 ఆగష్టు 2018, 04 జుల్ హజ్ 1439 హి.ఖ, 16 జహూర్ 1397, హి.శ,


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمۡرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَلَّذِیۡنَ یُنۡفِقُوۡنَ اَمۡوَالَھُمۡ فِیۡ سَبِیۡلِ اللّٰہِ ثُمَّ لَا یُتۡبِعُوۡنَ مَاۤ اَنۡفَقُوۡا مَنًّا وَّلَاۤ اَذًی ۙ لَّھُمۡ اَجۡرُھُمۡ عِنۡدَ رَبِّھِمۡ ۚ وَلَا خَوۡفٌ عَلَیۡھِمۡ وَلَا ھُمۡ یَحۡزَنُوۡنَ ○

“ తమ సంపదను అల్లాహ్ ఆశయమునకు వినియోగించి ఉపకారములు చేసితిమని ఎవరు గొప్పలు చెప్పుకొనరో, కష్టపెట్టరో అట్టి వారి ప్రతి ఫలము వారి ప్రభువు చెంత నున్నది. వారికి భయముండదు. వారికి దు:ఖముండదు. . ”

**(బఖ్రహ్ : 263)**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**పర్వతాలు, నేల యొక్క అణువణువు నదులు, సముద్రపుల ప్రతి చుక్క చెట్లు, వృక్షాల ప్రతి ఆకు, వాటి అన్ని భాగాలు, మానవ మరియు జంతువులలో ప్రతి వర్గము దేవుని గుర్తెరుగును. అతని పట్ల విధేయత చూపును. అతని పవిత్రత, పరిశుద్ధతలో నిమగ్నమై ఉన్నాయి.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అదే విధముగా మీరు మీ సత్కార్యములను ప్రజలకు కనిపించే విధముగా ఆచరించకుము అని ఇంజీలులో గలదు. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం నీవు చేయు సత్కార్యములన్నింటిని గోప్యముగా దాచకుమని హెచ్చరిస్తుంది. కొన్ని అనివార్య కారణాల వలన అది కూడ మీకు ప్రయోజనం చేకూర్చుతుందని భావించినచో కొన్ని సత్కార్యములను గోప్యముగా ఆచరించవచ్చును. కొన్ని సత్కార్యములు బహిరంగముగా ఆచరించవచ్చును. బహిరంగముగా సత్కార్యములను చేసి చూపినచో సాధారణ ప్రజానికానికి శ్రేయస్సు కరమా? లేదా? ఆలోచించుము. ఫలితముగా నీరు రెండు ప్రతిఫలాలు లభించును. అదే విధముగా ఒక్క సత్కార్యము కూడ చేయలేని బలహీనులు నిన్ను అనుసరిస్తూ చివరికి ఆ సత్కార్యములోనైన పాల్గొనవచ్చును. మొత్తానికి అల్లాహ్ తాలా తన గ్రంథములో సిర్రన్ వ అలానియ్యతన్ అనగా గోప్యముగా మరియు బహిర్గతముగా దానధర్మాలు చేసి చూపుము. ఆ ఆదేశాల విశిష్టతలను అతడే స్వయముగా వివరించెను. దాని అర్థమేమనగా, కేవలం మాటలతోనే కాకుండా ఆచరణాత్మకముగా కూడ ప్రజలను ప్రోత్సాహపర్చుము. ఎందుకనగా అన్ని చోట్ల కేవలం మాటలే ప్రభావం చూపలేవు. అన్ని చోట్ల ఆదర్శవంతమైన నడవడికయే అధిక ప్రభావమును చూపుతుంది.

మరల ఇంజీలులో ఈ విధముగా గలదు. నీవు దుఆలు చేయు చున్నప్పుడు నీ గుడారములోకి వెళ్ళుము. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రము నీవు దుఆలను ఎల్లప్పుడు గోప్యముగానే చేయకుము. కొన్ని సందర్భాలలో నీవు నీ సోదరుల ముందు బహిరంగముగా దుఆలు చేయుము. ఒకవేళ నీవు చేసిన ఏదేని దుఆ స్వీకరించబడినచో ఇతరుల విశ్వాస పటిష్టానికి కారణమగును. ఇతరులలో కూడ దుఆ చేయాలనే ఆకాంక్ష పెగుతుంది.

మరల ఇంజీలులో ఈ విధముగా దుఆ చేయమని గలదు. ఓ నా తండ్రి! ఆకాశముపై ఉన్నావు. నీ నామము పరిశుద్ధము. నీ రాజ్యం స్థాపించబడాలి. ఆకాశముపై నీ ఇష్టానుగుణముగా నడిచినట్లు భూమండలంపై కూడ నీ ఇష్టానుగుణముగా నడవాలి. మా ప్రతీ దినపు రొట్టెలలో నుండి నేటి దినపు రొట్టెలను మాకు ప్రసాదించుము. ఏ విధముగా మేము మా నుండి అప్పులు తీసుకున్న వారిని క్షమించెదమో అదే విధముగా మా అప్పు నుండి నీవు మమ్ము క్షమించుము. మమ్ములను పరీక్షించకుము. చెడు నుండి కాపాడుము. ఎందుకనగ చక్రవర్తిత్వం, అధికారం, వైభవం అన్ని అన్నివేళల నీకే వర్తించును. కాని ఖుర్ఆన్ భూమండలం పరిశుద్ధముగా లేదని పేర్కొనడం లేదు. కేవలం ఆకాశంలోనే కాకుండా భూమండలంపై కూడ పవిత్రత ఉన్నది. అతడు తెల్పినట్లుగా **వ ఇన్ మిన్ షైఇన్ ఇల్లా యుసబ్బిహు బి హందిహీ** ( బనీ ఇస్రాయీల్:45) **యుసబ్బిహు లిల్లాహి మాఫి స్సమావాతి వమా ఫిల్ అర్జ్** (జుమా: 2) అనగా, భూమ్యాకాశములలో గల అణువణువు దేవుని పవిత్రతను, ఘనతను కొనియాడుచున్నాయి. వాటిలో ఉన్న ప్రతి అణువు అతడి పవిత్రతను, ఘనతను స్తుతించుచున్నాయి. పర్వతములు అతనిని స్తుతించును. లేదా స్తుతించుటలో నిమగ్నమై ఉన్నాయి. చెట్లు అతనిని స్తుతించుటలో నిమగ్నమై ఉన్నాయి. అనేక మంది సత్పురుషులు అతనిని స్తుతించుటలో నిమగ్నమై ఉన్నారు. ఏ వ్యక్తి అయితే తన హృదయము, నాలుకతో దేవునిని స్తుతించుటలో నిమగ్నము కాకుండా, అతనికి విధేయతను చూపకుండా ఉండునో అతనికి రకరకాల కష్టాలు, శిక్షలు, దేవుని నిర్ణాయ్మాక తీర్మాణాలు అతనిని వంచునట్లు చేయును. దేవదూతలను గూర్చి దైవ గ్రంథములో పేర్కొనట్లుగా వారు ఎంతో ఉత్తమమైన విధేయతను ప్రదర్శిస్తున్నారు. ఈ స్తుతింపుయే భూమండలపు అణువణువు మరియు కోణ కోణంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. ప్రతీది అతనికి విధేయతను ప్రదర్శిస్తున్నది. అతని అనుమతి లేనిదే ఒక్క ఆకు కూడ రాలదు. అతని అనుమతి లేనిదే ఏ ఔషదము కూడ స్వస్థతను ప్రసాదించదు. ఏ ఆహారము కూడ ప్రయోజనం చేకూర్చదు. భూమండలంపై ఉన్నవన్నియు అత్యంత విధేయత, వినమ్రతలతో అతనిని ఆరాదిస్తూ దేవుని ఆస్థానంలో పడిపోయినవి. అతని విధేయతలో నిమగ్నమై పోయాయి.

పర్వతాలు, నేల యొక్క అణువణువు నదులు, సముద్రపుల ప్రతి చుక్క చెట్లు, వృక్షాల ప్రతి ఆకు, వాటి అన్ని భాగాలు, మానవ మరియు జంతువులలో ప్రతి వర్గము దేవుని గుర్తెరుగును. అతని పట్ల విధేయత చూపును. అతని పవిత్రత, పరిశుద్ధతలో నిమగ్నమై ఉన్నాయి. అందుకోసమే అల్లాహ్ తాలాహ్ **యుసబ్బిహు లిల్లాహి మాఫి స్సమావాతి వమా ఫిల్ అర్జ్** (జుమా: 2)అని తెలిపెను అనగా, భూమ్యాకాశములలో గల అణువణువు దేవుని పవిత్రతను, ఘనతను కొనియాడుచున్నాయి. వాటిలో ఉన్న ప్రతి అణువు అతడి పవిత్రతను, ఘనతను స్తుతించుచున్నాయి. అలాంటప్పుడు భూమండలంపై దేవుని పవిత్రత, పరిశుద్ధత ఉండదా?. ఇలాంటి ఒక పదం ఒక సంపూర్ణ విజ్ఞానుని నుండి ఉచ్ఛరింపబడదు. ఒక విధముగా చూసినచో భూమిపై గల వస్తువులన్నింటిలో ఏదో ఒకటి ధర్మశాస్త్ర ఆదేశము ప్రకారము ఆచరిస్తున్నది. ఏదో ఒకటి దేవుని నిర్ణాయాత్మక తీర్మాణమును అనుసరిస్తున్నది.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 31-33)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్ 2017)

**" నమాజ్ స్థాపన "**

సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్
అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి
ఉపదేశాల వెలుగులో.

గౌరవ శ్రోతలారా! హదీసులలో ఈ విధముగా గలదు, విశ్వాసులకు మస్జిద్‌ల పట్ల ప్రత్యేక శ్రద్ధ, సంబంధము ఉంటుంది. ఎందుకనగా మస్జిద్‌లు స్వర్గపు తోటలను పోలి ఉండును. ఇవి మానవున్ని పాపముల నుండి దూరం చేసి సద్గుణ స్థానాన్ని అందిస్తాయి. కావున ఇందులో ఎక్కువ సమయం గడపాలి. సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ హదీసులను ఆధారము చేసుకొని ఈ విధముగా తెల్పినారు:

" హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విధముగా సెలవిచ్చారు: మీరు స్వర్గపు తోటలోకి వెళ్ళినప్పుడు తినండి, త్రాగండి. అందుకు హజ్రత్ అబూహురైర (రజి) ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! స్వర్గపు తోటలనగా ఏమిటి? ప్రశ్నించగా, హుజూర్ (స) ఇలా సెలవిచ్చిరి. మస్జిద్‌లు స్వర్గపు తోటలు. అప్పుడు నేను ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! తినడం, త్రాగడం అనగానేమిటి? అని మరల ప్రశ్నించాను. అందుకు హుజూర్ (స) " సుబ్‌హానల్లాహి వల్ హమ్‌దులిల్లాహి వ లా ఇలాహా ఇల్లల్లాహు వల్లహు అక్బర్" అని స్మరించడమని సమాధానమిచ్చిరి.

(తిర్మిజీ కితాబుద్దావత్, ...... బాబ్ నెం 85, హదీస్ 3509)

అల్లాహ్ తాలాను కొనియాడడం, అల్లాహ్ వైభవాన్ని కీర్తించడం, అల్లాహ్‌ను ఆరాధించడం, ఒక విశ్వాసి ఋజు మార్గముపై నడిచేందుకు, విశ్వాస పటిష్టతకు, అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందేందుకు మరియు ఇహపర లోకాల ఫలాలను అనుభవించెందుకు మస్జిద్‌కు వెళ్ళుతాడు. ఇదే మస్జిద్‌ల లక్ష్యము. ఈ లక్ష్యము కొరకే మస్జిద్‌లు నిర్మించబడుతాయి. కాని ప్రాపంచీకులు మస్జిద్‌ల వైపు దృష్టి సారించరు.

(ఖుత్బాజుమా: జనవరి 14, 2005)

కావున మనం ఆ స్వర్గపు తోటలకు అనుసంధానమవుచూ మన మన పిల్లలను కూడ వాటికి అనుసంధానం చేయాలి. అదే విధముగా నమాజ్‌లను చేసేవారిగా తీర్చిదిద్దాలి. ఎందుకనగా ఇవి మాత్రమే మనలను ఇహ పరలోకాల స్వర్గాలకు వారసులను చేస్తాయి. దైవాగ్రహాల నుండి, అసంతృప్తి నుండి దూరం చేస్తాయి. ప్రపంచీకులు తమ కోరికలను నెరవేర్చుకొనుటకు కలత చెందుతుంటారు. అట్టి కలతల నుండి మనము విముక్తి పొందగలుతాము. కావున మనం రాత్రింభవళ్ళు అల్లాహ్ స్మరణలో మరియు ఆయన ఆదేశాలకు అనుగుణముగా నడుస్తూ మన జీవితాన్ని గడిపెందుకు కృషి చేయాలి. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు. " మనం భయపడుచూ రోజులు గడపాలి. ....... మీరు దైవభీతితో రాత్రింభవళ్ళు గడిపినారని అవి సాక్ష్యమివ్వాలి. దైవభీతితో రాత్రులను గడపాలని భావించినప్పుడే మానవుడు సర్వ దుశ్కార్యముల నుండి దూరముంటాడు. ప్రపంచములో నేడు రకరకాల చెడులు, స్వేచ్ఛలున్నాయి. అంతేగాకా అల్లాహ్ స్మరణల నుండి చేయు సాధనాలు వెలుగులోకి వచ్చాయి. నేటి ఈ ప్రపంచ పరివర్తన మార్పుల వలన సమాజంలో ప్రజలు అధికముగా స్త్రీ, పురుషులు పర స్త్రీ పురుషులతో కలసి, మెలసి ఉండడం, వారితో తిరగడం, అర్ధ రాత్రి వరకు యువత పార్టీలు చేసుకుంటూ ఉండడం వంటి వాటికి ప్రాధాన్యతనిస్తున్నారు. వాస్తవానికి ఇవే అల్లాహ్ స్మరణల నుండి మానవున్ని దూరం చేస్తున్నాయి. కావున వీటి నుండి అహ్మదీయులందరు తమను తాము రక్షించుకోవాలి. మీలో పవిత్ర మార్పు తీసుకరావడంలో అడ్డుపడే ప్రతి దుశ్చర్యలను వదిలి వేయాలి. ఎందుకనగా ఇవేవి మానసిక ప్రశాంతతను చేకూర్చలేవు. మానవుడు ప్రపంచపు సాధనాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని భావిస్తాడు. కాని వీటి వెనుక పరుగెడుతే వాటిని పొందాలనే కోరిక మరింత పెరుగుతుంది కాని తరుగదు. ఎందుకనగా అందరు అన్నింటిని పొందలేరు. వాటిని పొందే ప్రయత్నంలో మనశ్శాంతి కరువవుతుంది.

అందుకే అహ్మదీయులందరు గుర్తుంచుకోవలసి విషయమేమనగా, అల్లాహ్ తాలాను స్మరిస్తూ, ఆయన ఆదేశానుసారం నడుచుకున్నప్పుడు మాత్రమే మనశ్శాంతి లభిస్తుంది. ప్రపంచములో అనేక మంది వస్తువులను అమ్మేవారు ఉంటారు, కొనుగోలు చేసేవారుంటారు. వాటిని తయారు చేసే వారుంటారు. ఈ వస్తువులను కొనుగోలు చేస్తే వంద శాతం ప్రయోజనం చేకూరుతుందని ప్రకటనలు ఇచ్చేవారుంటారు. కాని ఇలాంటి ప్రకటనలు వాస్తవమైనవి కావని అందరికి తెలుసు. కాని తనను స్మరించుకునే వారికి, తన ఆదేశానుసారం నడుచుకునే వారికి నిజమైన మనశ్శాంతి కల్పిస్తానని అల్లాహ్ తాలా భరోసా ఇస్తున్నాడు. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇలా తెల్పుచున్నాడు.

"అలా బి జిక్రిల్లాహి తత్‌మ ఇన్నల్ ఖులూబ్" ( అర్రఅద్: 29)

అనగా అల్లాహ్ స్మరణలోనే మనశ్శాంతి లభిస్తుందని గ్రహించుము. నమాజ్‌లలోనే గాకా ఈ స్మరణను ప్రత్యేకముగా జరుపాలి. అల్లాహ్ తాలాను స్మరించుకున్నప్పుడు మనశ్శాంతి లభిస్తుందనే విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు.

" సాధ్యమైనంత వరకు అల్లాహ్‌ను స్మరించుకోవాలి. దీనితోనే మనశ్శాంతి చేకూరుతుంది. అయితే ఇందుకు ఓర్పు, శ్రమ కావాలి. ఒకవేళ అధైర్యపడి అలసిపోతే ఈ మనో సంతృప్తి లభించదు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 239-240. నూతన ముద్రణ, ప్రచురణ రబ్వా).

గౌరవ శ్రోతలారా! అహ్మదియ్యా జమాఅత్‌కు తుది వర్గములో చేరే గొప్ప అవకాశము లభించింది. ఈ పవిత్ర వర్గమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆచరణీతయే మార్గదర్శకము. వారు (స) ఎల్లప్పుడు నమాజ్‌లను సలుపేవారు, వారి జీవవింతమంతయు చివరికి వారి తుది శ్వాస వరకు అనుచరుల సహాయముతో నమాజ్‌లకు వచ్చేవారు. అంతేగాకా హజ్రత్ మసీహ్ మౌవూద్ మహ్దియే మౌవూద్ హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారి ఆచరణ కూడ మన ముందు గలదు. వారు (అ) న్యాయస్థానాలకు హాజర్ అవుచూ కూడ నమాజ్‌లకు అధిక ప్రాముఖ్యత నిచ్చేవారు. సమయాను కూలముగా నమాజ్‌లు సలుపడం వలన వారి (అ)పై గల వ్యాజ్యములు కొట్టివేయబడ్డాయి. కేవలం నమాజ్‌ల వలనే సత్పురుషులుగా మారి పుణ్యాత్ములుగా, ఆధ్యాత్మిక మైదానంలో గొప్ప స్థాయిని పొందిన ఔలియాలు (దైవజనులను) కూడ మన ముందున్నారు. అంతేగాకా అల్లాహ్ తాలా మనందరిని ముఖ్యముగా అహ్మదియ్యా ఖిలాఫత్‌తో ముడివేసినాడు. ఖలీఫాలు మనలను రాత్రింభవళ్ళు నమాజ్‌లు స్థాపించునట్టి ఘన కార్యములలో నిమగ్నం చేస్తున్నారు.

కావున రండి మనం ఈ శుభతరుణంలో క్రమం తప్పకుండా నమాజ్‌లను సల్పుదామని ప్రతిజ్ఞ చేస్తూ దానిని నెరవేర్చుటకు కృషి చేద్దాం. అల్లాహ్ తాలా మనందిరికి ఈ సదావకాశమును ప్రసాదించుగాకా!.

చివరిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాఖ్యలతో ముగిస్తున్నాను. వారిట్లు తెల్పిరి:

" ప్రియులారా! అల్లాహ్ తాలా ఆజ్ఞాలను అగౌరవ పర్చకుము. నేటి తాత్విక విషంనకు మీరు ప్రభావితులు కారాదు. ఒక పసి పిల్లవాడి వలే అతని ఆజ్ఞలపై నడవండి. నమాజ్ చేయండి, నమాజ్ చేయండి. సకల శక్తులకు అదే తాళపు చెవి. మీరు నమాజ్ కొరకు నిలబడినప్పుడు కేవలం నామ మాత్రముగా నిలబడకుము. మీ అవయవాలను బాహ్యముగా కడిగినట్లే మీ అంతరాత్మ జ్ఞానేంద్రియాలను కూడ నమాజ్ అనే నీటితో పరిశుభ్రము చేసుకోండి. ఇలా మీరు రెండు రకాల వజూలతో నిలబడుతారు. మీపై దయ చూపించుటకు అధికముగా దుఆలు చేయడంను, రోధించడంను, ప్రాధేయపడడంను అలవర్చుకొనుము. "

(ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 549).

# జుమా ప్రసంగము

అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు నేను ఇద్దరు అనుచరులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో ఒకరు హజ్రత్ అబూ ఉసయ్యద్ మాలిక్ (రజి) బిన్ రబీఅ సాఅది. హజ్రత్ మాలిక్ బిన్ రబీఅ వాస్తవానికి అబూ ఉసయ్యద్ అనే ఉర్ఫ్‌తో ప్రసిద్ధి చెందారు. కొందరు వారి పేరును హిలాల్ బిన్ రబీఅ అని కూడ ప్రస్తావించారు. వీరు ఖజ్రజ్ లోని బనూ సాద్ వర్గమునకు చెందినవారు.

హజ్రత్ అబూ ఉసయ్యద్ మాలిక్ (రజి) బిన్ రబీఅ సాఅది. పొట్టిగా ఉండేవారు. తల మరియు గడ్డపు వెంట్రుకలు తెల్లబడిపోయినవి. వారి జుట్టు చాలా ఒత్తుగా ఉండేది. వృద్ధాప్యములో వారు తమ చూపును కోల్పోయిరి. హిజ్రి 60వ సంIIలో హజ్రత్ ముఅవియా పరిపాలన కాలములో 75 సంII వయస్సులో వీరు మృతి చెందిరి. బదర్ యుద్ధములో పాల్గొన్న అన్సారి అనుచరులలో అందరి కన్న చివరిగా వీరు మరణించిరి.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుడికి ముస్జిర్ అని నామకరణం చేయుటలో గల ఆంతర్యమును తెల్పుచూ షారైన్ ఇలా తెల్పిరి. హజ్రత్ అబూ ఉసయ్యద్ గారి పిన్నాన కుమారుడి పేరు ముస్జిర్ బిన్ అమ్రూ. బిఅరే మఊవూన రోజున వారు అమరులైరి. కావున వారి విశిష్టతలకు ప్రతీకగా నిలుచునని, వారి వలే ఒక ఉత్తమ ప్రతినిధిగా నిలబడుటకు ఈ పేరును నిర్ణయించిరి.

హజ్రత్ ఉమ్మార్ బిన్ ఘజియ్యా తన తండ్రి ఉల్లేఖనంను ఈ విధముగా తెలియపర్చినాడు. అన్సారులను గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించిన విశిష్టతలను చెప్పాలని ఒకసారి కొందరు యువకులు హజ్రత్ అబూ ఉసయ్యద్‌ను కోరిరి. అందుకు వారిట్లు బదులిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలుపగా నేను విన్నాను. అన్సారులోని వర్గములన్నిటిలో బనూ నజ్జార్ వ్యక్తులు చాలా మంచి వారు. అనంతరం బనూ అబ్దుల్ అష్అల్, అనంతరం బనూ హారిజ్ బిన్ ఖజ్రజ్ అనంతరం బనూ సాయిదహ్ అనంతరం ఇతర అన్సారి వ్యక్తులందరు మంచివారే. హజ్రత్ అబూ ఉసయ్యద్ మరల ఇలా తెల్పిరి. ఒకవేళ నేను ఈ విషయములో నిజాయితిగా వ్యవహరించినచో నేను బనూ సాఅద వంశస్తులను ముందుగా ప్రస్తావించేవాడిని.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ ఇస్లాంను ప్రారంభములో స్వీకరించిన వారిలో ఒకరు. ఇబ్నే ఇస్‌హాఖ్ కథనము ప్రకారం 10 మంది తరువాత వీరు ఇస్లాంను స్వీకరించిరి. అనగా ఆరంభ ముసల్మానులలో ఒకరు.

బనూ జమ్రాతో ముసల్మానులు ఈ క్రింది నిబంధనలతో ఒప్పందం కుదుర్చుకొనిరి. బనూ జమ్రా ముసల్మానులతో స్నేహపూర్వకముగా వ్యవహరించును. ముసల్మానులకు వ్యతిరేకముగా వారి ఏ శత్రువుతో కూడ జత కట్టదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు సహకరించమని వారిని పిలిచినప్పుడు వారు వెంటనే సహాయమునకు చేరుకొందురు. మరోవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులతో కూడ వాగ్దానం చేయించిరి. అనగా ముసల్మానులు కూడ బనూ జమ్రాతో స్నేహపూర్వకముగా నడుచుకుంటారు. అత్యవసర సమయంలో వారికి సహాయమును అందించెదరు. ఈ ఒప్పందము లిఖించబడినది. ఇరు పక్షాల వారు అట్టి ఒప్పంద పత్రముపై సంతకాలు కూడ చేసినారు.

అల్లాహ్ తాలా ఆయా అనుచరులందరికి గొప్పస్థాయిని అంతస్థులను అందించు గాకా! వారి సత్కార్యములను అనుసరించు అనుగ్రహమును మనకు కల్పించుగాకా! (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 13 జులై 2018 ( 13 వఫా 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

అనుచరుల ప్రస్తావనలో భాగంగా నేడు నేను ఇద్దరు అనుచరులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో ఒకరు హజ్రత్ అబూ ఉసయ్యద్ మాలిక్ (రజి) బిన్ రబీఅ సాఅది. హజ్రత్ మాలిక్ బిన్ రబీఅ వాస్తవానికి అబూ ఉసయ్యద్ అనే ఉర్ఫ్‌తో ప్రసిద్ధి చెందారు. కొందరు వారి పేరును హిలాల్ బిన్ రబీఅ అని కూడ ప్రస్తావించారు. వీరు ఖజ్రజ్ లోని బనూ సాద్ వర్గమునకు చెందినవారు.

హజ్రత్ అబూ ఉసయ్యద్ మాలిక్ (రజి) బిన్ రబీఅ సాఅది. పొట్టిగా ఉండేవారు. తల మరియు గడ్డపు వెంట్రుకలు తెల్లబడిపోయినవి. వారి జుట్టు చాలా ఒత్తుగా ఉండేది. వృద్ధాప్యములో వారు తమ చూపును కోల్పోయిరి. హిజ్రి 60వ సంIIలో హజ్రత్ ముఅవియా పరిపాలన కాలములో 75 సంII వయస్సులో వీరు మృతి చెందిరి. బదర్ యుద్ధములో పాల్గొన్న అన్సారి అనుచరులలో అందరి కన్న చివరిగా వీరు మరణించిరి.

హజ్రత్ అబూ ఉసయ్యద్ మాలిక్ (రజి) బిన్ రబీఅ సాఅది. బదర్ మరియు ఉహద్, ఖన్దఖ్‌ల తరువాత జరిగిన అన్ని యుద్ధాలలోను ఆం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాల్గొనిరి. మక్కా విజయపు సమయంలో బనూ సాఅద పతాకము వీరి చేతిలో నుండెను.

హజ్రత్ సుహైల్ బిన్ సఅద్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. "హజ్రత్ అబూ ఉసయ్యద్ సాఅది తన వివాహంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆహ్వానించిరి. ఆ రోజు వీరి భార్యయే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సేవలు చేసిరి. ఆమే నూతన వధువు." ఎంతో సాధాగా వారి వివాహం జరిగింది. వివాహ విందు కూడ ఇచ్చారు. ఆ విందుకు ఆ నూతన వదువే వంటలు సిద్ధం చేసింది. వడ్డించింది కూడ. హజ్రత్ సుహైల్ తానే స్వయముగా ప్రశ్నించి, తానే స్వయముగా సమాధానము కూడ ఇచ్చాడు. ఇది వారి పద్ధతి. మొత్తానికి వారిట్లు ప్రశ్నించిరి. " ఆ రోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారు ఏ పానియాన్ని ఇచ్చారో మీకు తెలుసా?. ఆ రోజు వారు హుజూర్ (స) కొరకు ఒక పాత్రలో రాత్రివేళ ఖర్జూరను నానపెట్టి , విందు రోజు హుజూర్(స) భోజనం చేసిన తరువాత ఆ పానియాన్ని అందించిరి. దానిని హుజూర్ (స) సేవించిరి.

ఒకరోజు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట కొంత మంది ఖైదీలను ప్రవేశపెట్టడం జరిగింది. వారిలో నుండి ఒక మహిళ రోదించుటను వారు (స) చూసిరి. ఏ కారణం చేత నీవు ఎద్చుచున్నావని హుజూర్ (స) ఆ మహిళను ప్రశ్నించిరి. అప్పుడు ఆ మహిళ ఇతడు నా కుమారుడిని బనూ అబస్‌కు విక్రయించి నాకు నా కుమారుని మధ్యలో ఎడబాటును ఏర్పాటు చేసినాడని సమాధానమిచ్చినది. అందుకు హుజూర్ (స) ఖైదీలను తీసుకవచ్చిన అధికారిని పిలిపించిరి, పిలిపించగా వచ్చిన అధికారి అబూ ఉసయ్యద్ సాఅది గారు. నీవు ఈ మహిళ మరియు ఆమే

కుమారుడి మధ్య ఎడబాటును ఏర్పాటు చేసినావా? అని హుజూర్ (స) ప్రశ్నించగా, అబూ ఉసయ్యద్ (రజి) ఆ బాలుడు వికలాంగుడు, నడిచే స్థితిలో లేకుండెను. పైగా అతనిని ఎత్తుకునే శక్తి ఈ మహిళకు లేదు. అందువలన నేను ఆ బాలుడిని బనూ అబస్ వారికి విక్రయించితినని సమాధానమిచ్చెను. అందుకు హుజూర్ (స) నీవు వెంటనే వెళ్ళి ఆ బాలుడిని తీసుకొని రమ్మని ఆదేశించిరి. ఆ ఆదేశాను సారం హజ్రత్ అబూ ఉసయ్యద్ వెళ్ళి ఆ బాలుడిని తీసుకవచ్చి అతని తల్లికి అప్పగించెను.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి. అతనిలో శక్తి ఉన్నను, లేకున్నను, వారు ఖైదీలైనను, బానిసలైనను, బానిసరాలైనను తల్లికి తమ సంతానం వలన బాధించడం సబబు కాదు.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒకసారి ఒంటెలకు, గుర్రాలకు పరుగు పందెం నిర్వహించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒంటేను హజ్రత్ బిలాల్ (రజి) పరుగెత్తించుచుండెను. వారి ఒంటేయే అన్నింటికన్న ముందుగా పరుగెడుచుండెను. అదే విధముగా వారి గుర్రమే ఇతర గుర్రాల కన్న ముందుగా పరుగెత్తుచుండెను. ఆ గుర్రముపై అబూ ఉసయ్యద్ సాఅది ఉండిరి. ఆ గుర్రము ఇతర గుర్రాలను వెనుక పడవేసెను.

హజ్రత్ సుహెల్ మరల ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబూ ఉసయ్యద్ రజియల్లాహు తాలా అనుహు గారికి కుమారుడు జన్మించినప్పుడు ఆ పసికందును ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకరావడం జరిగింది. ఆ బాలుడిని హుజూర్ (స) తన తొడపై కూర్చోబెట్టుకొనిరి. ఆ సమయములో అబూ ఉసయ్యద్ అక్కడే కూర్చొని ఉండిరి. అంతలోనే హుజూర్ (స) ఏదో ఒక ముఖ్యమైన పనిలో నిమగ్నమైనారు. హజ్రత్ అబూ ఉసయ్యద్ సైగలు చేయడంతో ప్రక్కనున్న అనుచరులు ఆ బాలుడిని (మున్జిర్) హుజూర్ (స) తొడపై నుండి ఎత్తుకొని తీసుకొనిపోయిరి. పనిని ముగించుకున్న తరువాత బాలుడు ఎక్కడా? అని హుజూర్ (స) ప్రశ్నించిరి. అందుకు హజ్రత్ అబూ ఉసయ్యద్ ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మేము ఆ బాలుడిని ఇంటికి పంపించామని సమాధానమిచ్చిరి. ఆ బాలుడి నామమేమిటని మరల హుజూర్ (స) అడిగిరి. అందుకు అబూ ఉసయ్యద్ ఏదో ఒక పేరును తెలుపగా, హుజూర్ (స) ఆ పేరును తొలిగించి మున్జిర్ అని నామకరణం చేయమని సూచించిరి. ఆ విధముగా హుజూర్ (స) ఆ రోజు ఆ బాలుడికి మున్జిర్ అని నామకరణం చేసిరి.

నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ బాలుడికి మున్జిర్ అని నామకరణం చేయుటలో గల ఆంతర్యమును తెల్పుచూ షారైన్ ఇలా తెల్పిరి. హజ్రత్ అబూ ఉసయ్యద్ గారి పిన్నాన కుమారుడి పేరు మున్జిర్ బిన్ అమ్రూ. బఇరే మఅవూన రోజున వారు అమరులైరి. కావున వారి విశిష్టతలకు ప్రతీకగా నిలుచునని, వారి వలే ఒక ఉత్తమ ప్రతినిధిగా నిలబడుటకు ఈ పేరును నిర్ణయించిరి.

హజ్రత్ సులైమాన్ బిన్ యసార్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) అమరత్వంనకు పూర్వమే హజ్రత్ అబూ ఉసయ్యద్ బిన్ అస్సాఅది చూపును కోల్పోయిరి. కనిపించడం లేకుండెను. కన్నులు దృష్టిని కోల్పోయినవి. ఈ విషయమును గుర్తుచేసుకొని వారు " నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములో అల్లాహ్ తఆలా నాకు చూపును ప్రసాదించినందున నేను ఆ కాలపు శుభములన్నింటిని తిలకించినాను. తరువాత కాలంలో అల్లాహ్ తఆలా ప్రజలను పరీక్షించదలచినప్పుడు నాకు చూపులేకుండా పోయినది. ఇందుకు నేను అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెల్పుచున్నాను" అని అనేవారు.

నేను నా చూపును కోల్పోయినందున వారి దుష్టత్వములను నేను చూడలేకపోయిను.

హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ స్వతంత్ర బానిస అయినా హజ్రత్ ఉస్మాన్ బిన్ ఉబైదుల్లాహ్ ఇలా ఉల్లేఖించిరి. "నేను హజ్రత్ ఇబ్నే ఉమర్ (రజి), హజ్రత్ అబూహురైర (రజి), హజ్రత్ అబూ ఖతాదహ్ (రజి), హజ్రత్ అబూ ఉసయ్యద్ సాఅది (రజి)లను చూసాను. వీరు మా వద్ద నుండి వెళ్ళుచున్నప్పుడు మేము దాక్కునేవారము. వీరు వెళ్ళుచున్నప్పుడు వీరి వద్ద నుండి ఉబైర్ అనే పరిమళపు సువాస వచ్చేది." ఇది ఒకరకమైన సువాసన. దీనిని జాఫ్రాన్ మరియు మరి కొన్ని మూలికలతో తయారు చేస్తారు.

మర్వాన్ బిన్ అల్‌హకమ్ హజ్రత్ అబూ ఉసయ్యద్ సాఅదిని దానములు వసూలు చేసి పంచిపెట్టు కార్యమునకు నియమితుల్ని చేసేవారు. అనగా వాటిని ముందుగా ప్రోగుచేసి, ఆ తరువాత పంచిపెట్టేవారు. హజ్రత్ అబూ ఉసయ్యద్ దానములను సేకరించుటకు గుమ్మముల ముందుకు వచ్చినప్పుడు తమ ఒంటెను కూర్చోబెట్టేవారు. పంచి పెట్టుటకు రకరకాల దానములు ఇచ్చేవారు. వారికి చివరిగా కొరడాను ఇచ్చేవారు. దానిని ఇస్తూ, దీనిని నీ తరుపున ఇవ్వమని సూచించేవారు. ఒకరోజు హజ్రత్ అబూ ఉసయ్యద్ దానములను పంచిపెట్టుటకు వచ్చిరి. తాను సేకరించిన దానములన్నింటిని పంచిపెట్టి వారు తిరిగి ఇంటికి చేరుకొనిరి. ఇంటికి చేరుకొని వారు నిద్రకు ఉపక్రమించినప్పుడు వారు ఒక స్వప్నమును చూసెను. ఆ స్వప్నములో ఒక పాము వారి మెడకు చుట్టుకున్నది. వారు భయపడి నిద్రలో నుండి మేల్కొని కంగారుగా ఓ సేవకులారా! పంచిపెట్టుటకు నాకు ఇవ్వబడిన ధనములో నుండి ఏదైనా వస్తువు మిగిలినదా చూడమని ఆదేశించిరి. అందుకు సేవకులు ఏమియు మిగలలేదని సమాధానమిచ్చిరి. అటులైనచో మరి సర్పము నా మెడకు చుట్టుకున్నట్లు స్వప్నము ఎందుకు వచ్చినదని, ఎక్కడైన ఏదైనా ఉండవచ్చును క్షుణ్ణముగా పరిశీలించుమని మరల ఆదేశించిరి. చివరికి క్షుణ్ణముగా పరిశీలించగా ఒంటెను కట్టివేయు త్రాడు ఒకటి లభించినట్లు, దానితో ఒక సంచికి మూతి కట్టినట్లు సేవకులు సమాధానమిచ్చిరి. అనంతరం ఆ త్రాడును కూడ హజ్రత్ అబూ ఉసయ్యద్ ప్రజలలో పంచిపెట్టిరి.

అల్లాహ్ తాలా ఆయా అనుచరుల ధార్మికత యొక్క ఉత్తమ ప్రమాణాలలో స్థిరపర్చి న్యాసపు యొక్క గొప్ప ప్రమాణాలకు చేర్చాలని ఆశించెను. అందుకే అల్లాహ్ తాలా వారికి స్వప్నముల ద్వారా మార్గదర్శనము చేసేవాడు.

హజ్రత్ ఉమ్మార్ బిన్ ఘజియ్యా తన తండ్రి ఉల్లేఖనంను ఈ విధముగా తెలియపర్చినాడు. అన్సారులను గురించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్తావించిన విశిష్టతలను చెప్పాలని ఒకసారి కొందరు యువకులు హజ్రత్ అబూ ఉసయ్యద్‌ను కోరిరి. అందుకు వారిట్లు బదులిచ్చిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెలుపగా నేను విన్నాను. అన్సారులోని వర్గములన్నిటిలో బనూ నజ్జార్ వ్యక్తులు చాలా మంచి వారు. అనంతరం బనూ అబ్దుల్ అష్అల్, అనంతరం బనూ హారిజ్ బిన్ ఖజ్రజ్ అనంతరం బనూ సాయిదహ్ అనంతరం ఇతర అన్సారి వ్యక్తులందరు మంచివారే. హజ్రత్ అబూ ఉసయ్యద్ మరల ఇలా తెల్పిరి. ఒకవేళ నేను ఈ విషయములో నిజాయితిగా వ్యవహరించినచో నేను బనూ సాఅద వంశస్తులను ముందుగా ప్రస్తావించేవాడిని.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అనుహు చారిత్రక ఘట్టములను ఆధారము చేసుకొని ఈ విషయమును ఈ విధముగా తెల్పిరి. అరబ్‌దేశంపై పూర్తి విజయాన్ని సాధించినప్పుడు, ఇస్లాం నలువైపుల వేగంగా వ్యాపిస్తున్నప్పుడు కుందా వర్గమునకు చెందిన అస్మా లేదా ఉమైమ అను ఒక మహిళ యొక్క సోదరుడు లుఖ్మాన్ తన వర్గము వారి ప్రతినిధిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని, స్వయముగా తానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన సోదరుని వివాహం చేసుకొమ్మన్ని విన్నవించుకొనెను. అ విన్నపము ఈ విధముగా చేసెను. నా సోదరి వివాహం మా బంధువులలో ఒకరితో గతంలో జరిగింది. కాని ప్రస్తుతం ఆమే విధవరాలు. చాలా అంధముగా ఉంటుంది. చాలా వివేకవంతురాలు. కావున మీరు ఆమేను వివాహం

చేసుకొనుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్ వర్గీయులందరిని ఏకం చేయాలని ముందు నుండే ప్రయత్నిస్తున్నందున వారు (స) ఈ విన్నపంను స్వీకరించిరి. తదనుగుణముగా పన్నేండున్నర ఔకియా పరిమాణపు వెండిని మెహర్‌గా నిర్ణయించిరి. అందుకు అతడు ఓ రసూలుల్లాహ్ ! మేము ఉన్నతమైన కుటుంభం నుండి వచ్చాము, ధనవంతులము. కావున మాకు ఈ మెహర్ తక్కువగా ఉన్నట్లుగా అనిపిస్తున్నదని తెలుపెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇంతకు మించిన మెహర్‌ను నేను నా ఏ భార్యకు గాని, నా కుమార్తేలకు గాని నిర్ణయించలేదని సమాధానమిచ్చిరి. అందుకు అతడు నిర్ణయించిన మెహర్‌ను అంగీకరించినప్పుడు, ఒప్పుకున్నప్పుడు నిఖా చదువించబడెను. కావున ఎవరినైన పంపించి తమ భార్యను రప్పించుకొమ్మని అతడు అనుమతిచ్చెను. అందుకు హుజూర్ (స) అబూ ఉసయ్యద్ (రజి) కు వారిని తీసుకొని వచ్చు బాధ్యతను అప్పగించిరి. వారు అక్కడికి చేరుకొనిరి. అక్కడి వారు వారిని తమ గృహములోకి ఆహ్వానించిరి. అందుకు హజ్రత్ ఉసయ్యద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శ్రీమతులకు ముసుగు ధరించి ఆదేశం అవతరించినదన సమాధానమిచ్చిరి. అందుకు వారు ఈ విషయములో మార్గదర్శనము అడుగగా వారు (రజి) వారికి ఉపదేశించిరి. ఆ సూచన ప్రకారం ఆ వివాహితను ఒంటే పై కూర్చుండ బెట్టుకొని వారు (రజి) మదీనాకు తీసుకవచ్చిరి. చుట్టు ప్రక్కల ఖర్జూర చెట్లుగల ఒక గృహములో వారిని బస చేయించిరి. ఆ వివాహితకు తోడుగా ఒక సేవకురాలిని వారి బంధువులు పంపిరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా వ్రాసిరి. నేటి కాలములో మన ప్రాంతములో వివాహితతో పాటు ఒక సేవకురాలు వెళ్ళునట్లు గల ఆచారము వలే ఆ కాలంలో కూడ వివాహితతో పాటు ఒక సేవకురాలు వెళ్ళేది. తద్వారా వివాహితకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూసుకోగలదు. ధనవంతులు, ఉన్నతమైన కుటుంబీకుల వారు ఆ కాలంలో పంపేవారు. ప్రస్తుతం ఇలాంటి ఆచారము లేదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహం చేసుకున్న ఆ మహిళ చాలా అందగత్తే అని ప్రచారం గలదు. వదువును చూడాలని ఇతర మహిళలు తాపత్రయ పడుతుంటారు. క్రొత్తగా వివాహం చేసుకున్న ఒక జంట వచ్చినప్పుడు ఆ వీధిలో ఉండే మహిళలకు ఆ వదువును చూడాలనే కుతూహలం ఉంటుంది. కావున మదీనాకు చెందిన మహిళలు కూడ ఆ మహిళలను చూచుటకు వెళ్ళిరి. చాలా అందగత్తే అని అందరికి తెలిసిపోయినది. ఆ వివాహిత చెప్పిన ప్రకారం, ఆమే చూడడానికి వెళ్ళిన మహిళలో ఎవరో ఒకరు మొదటి రోజే భర్తను కౌంగుకు కట్టుకోవాలని సూచిస్తూ, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ చెంతకు చేరగానే నేను అల్లాహ్ ఆశ్రయంను వేడుకుంటున్నాను అని పలుకుము. ఫలితముగా హుజూర్ (స) మీపై మమకారంను పెంచుకొని మీ వెంటపడుదురని నేర్పించింది. మరల హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) ఇలా వ్రాసిరి. ఒకవేళ ఆ వివాహిత చెప్పినది నిజమే అయినచో ఆమే చెప్పిన విషయంను అనుమానించవలసిన అవసరం ఏమియు లేదు. ఎందుకనగా దాంబికులలో ఎవరో ఒకరు ఇలా నేర్పమని తమ భార్యను పంపించి ఉండవచ్చును. ఆ వివాహిత వచ్చిన విషయం తెలుసుకున్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే కోసం కేటాయించిన గృహమునకు బయలుదేరిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వివాహిత వద్దకు చేరుకొని నీ సర్వస్వమును నాకు అర్పించుమని అనిరి. అందుకు ఆ వివాహిత ఎక్కడైనా ఒక రాణి ఒక సామాన్యుడికి తన సర్వస్వమును అర్పించుకుంటుందా? అని సమాధానమిచ్చినది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహుశా ఆ వివాహిత అపరిచితం వలన భయాందోళనకు గురి అవుచున్నదని భావించి ఓదార్పునిచ్చుటకు తమ చేతిని ఆ వివాహిత తలపై పెట్టిరి. అబూ ఉసయ్యద్ (రజి) మరల ఇట్లనిరి. హుజూర్ (స) తమ చేతిని ఆమే తలపై పెట్టుచుండగానే ఆ వివాహిత అతి నీచముగా, అవమానకరముగా నేను నీ నుండి అల్లాహ్ ఆశ్రయమును కోరుచున్నానని పలికింది. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇలా తెల్పిరి. ప్రవక్తలు అల్లాహ్ నామమును ఆలకించగాను విధేయతా ధృక్పథం వారిలో నిండుకుంటుంది. కావున ఆ విధేయతకు లోబడిపోతారు. ఆ పలుకులు వినగానే వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఒక వైభవోపేతుడైన అస్థిత్వమును ఆధారము చేసి, అతని ఆశ్రయంను అడిగావు కావున నేను నీ విన్నపంను స్వీకరిస్తున్నాను. వెంటనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటకు వచ్చి, ఓ అబూ ఉసయ్యిదా! ఈ వివాహితకు రెండు దుప్పట్లు ఇచ్చి వెంటనే ఈమేను వారి పుట్టింట్లో అప్పగించి రమ్మని ఆదేశించిరి. ఆ విధముగా వారు (స) ఆమే కోసం నిర్ణయించిన మెహర్ ధనముతో పాటు రెండు ఖరుదైన దుప్పట్లును ఉపకారముగా అందించుమని ఆదేశించిరి. తద్వారా పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశం **వలాతనసవుల్ ఫజ్‌ల బైనకుం** అనగా అనగా పరస్పరం ఉపకార ధ్యేయమును మరిచిపోకుము ను మించి చెల్లించిన వారుగా నిలిచారు. ఉపకారిగా నిలిచారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) మరల ఇట్లు వ్రాసిరి. ఆ వివాహితతో వైవాహిక బంధాన్ని నెలకొల్పక ముందే ఆమేకు విడాకులు ఇచ్చి, పుట్టింటికి వెళ్ళుటకు అనుమతినిచ్చిరి. హజ్రత్ అబూ ఉసయ్యద్‌నే ఆ వివాహితను వారి పుట్టింట్లో దింపివచ్చిరి. ఆ వివాహిత వంశస్థులకు ఈ ఘటన చాలా బాధకరమనిపించింది. అందరు ఆ వివాహితను దూషించిరి. కాని ఆ వివాహిత మాత్రం ఇది నా దురదృష్టమని, కొన్ని సందర్భాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ వద్దకు వచ్చినప్పుడు నీవు వారి నుండి దూరము జరుగుము, వారిపై ద్వేషమును ప్రదర్శించుము, తద్వారా వారు నీకు లోబడి ఉంటారని నాకు కొందరు మహిళలు ఇలాంటి మాయ మాటలు నేర్పినారని సమాధాన మిచ్చినది. కాని రసూలు కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వివాహిత నుండి దూరం జరిగి, ఆమేను తమ వివాహ బంధం నుండి స్వతంత్రమును కల్పించిరి.

నవూజు బిల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన మహిళలను ఆకాంక్షించే వారని, వారిపై నిందుల వేయువారు వారి కోసం ఈ సంఘటన ఒక్కటి చాలును.

హజ్రత్ అబూ ఉసయ్యద్ ఇలా తెల్పిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ఎవరైన గాని ఏమైన అడిగినచో వారు కాదనకుంటా ఇచ్చేవారు.

మరొక అనుచరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ గారు. వారి పేరు అబ్దుల్లాహ్. ఉర్ఫ్ అబూ సల్మా. బర్ర బిన్తే అబ్దుల్ ముత్తలిబ్ వారి తల్లి. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అత్తమ్మ కుమారులు వీరు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ హంజా (రజి) స్థన్య సోదరులు. వారివురు అబూలహబ్ బానిస అయినా సౌబియహ్ పాలుత్రాగిరి. హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ ఉమ్మే సల్మా ముందుగా వారి భార్యగా ఉండిరి.

ఈ విషయమును గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు. సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసిరి. " అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థన్య సోదరులు. వీరు బనూ ముఖ్జుము వర్గమునకు చెందినవారు. వీరు మరణించిన తరువాత వీరి వితంతురాలైన ఉమ్మే సల్మాను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహమాడిరి.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ ఇస్లాంను ప్రారంభములో స్వీకరించిన వారిలో ఒకరు. ఇబ్నే ఇస్‌హాఖ్ కథనము ప్రకారం 10 మంది తరువాత వీరు ఇస్లాంను స్వీకరించిరి. అనగా ఆరంభ ముసల్మానులలో ఒకరు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబూ ఉబైదత్ బిన్ హారిస్, హజ్రత్ అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్. హజ్రత్ అబూ అర్కమ్ బిన్ అబూ అర్కమ్, హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఉపస్థితులు కాగా, హుజూర్ (స) వారికి ఇస్లాంను గూర్చి ప్రచారం చేసిరి. మరియు పవిత్ర ఖుర్‌ఆన్ చదివి

వినిపించిరి. ఫలితముగా వారు ఇస్లాంను స్వీకరించిరి. ఆపై మీరు (స) సన్మార్గము, సత్య మార్గముపై నడుచుచున్నారని సాక్ష్యమిచ్చిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ తమ భార్య హజ్రత్ ఉమ్మే సల్మాతో కలసి మొదట ఎబిసీనియా వైపు వలస వెళ్లిరి. ఎబీసినియా నుండి తిరిగి మక్కా చేరుకున్నాక మరల మదీనా వైపునకు వలస వెళ్ళిరి.

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో వీరి ఎబిసీనియా వలసను గూర్చి ఈ విధముగా ప్రస్తావించబడినది. ముసల్మానుల బాధలు తారాస్థాయికి చేరినప్పుడు, ఖురైష్‌లు చిత్రహింసలు పెట్టటులో రోజు రోజు శృతిమించుతున్న తరుణంలో ఎబిసీనియా చక్రవర్తి న్యాయబద్ధుడు, సమానత భావం కలిగినవాడని, అతని రాజ్యంలో ఎవరిపై దౌర్జన్యం చేయబడదని తెలుపుచూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఎబిసీనియా వైపు వలస వెళ్ళమని అనుమతినిచ్చిరి. హబ్షా అనే దేశమును ఆంగ్లములో ఎతోపియా లేదా ఎబిసీనియా అని పిలుస్తారు. ఈ దేశము ఆఫ్రికా ఖండములో ఉత్తర తూర్పు దిశలో అనగా ఈశాన్యంలో గలదు. ప్రాంతమును బట్టి చూసినచో ఈ దేశము దక్షిణ అరబ్‌కు అతి దగ్గరలో గలదు. ఈ రెండు దేశాల మధ్య కేవలం ఎర్ర సముద్రము కాకుండా మరే దేశము లేదు. ఆ కాలములో హబ్షా ఎబిసీనియాలో ఒక పటిష్ట క్రైస్తవ రాజ్యం గలదు. ఆ దేశ చక్రవర్తి నజాషి అనే బిరుదుతో పిలువబడుతాడు. నేటికి కూడ అక్కడి పాలకుడు నజాషి నామముతోనే పిలువబడుతాడు. హబ్షాతో అరబ్‌కు వర్తక వాణిజ్య సంబంధాలు ఉండేవి. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఈ విధముగా ప్రస్తావించిరి. ఆ కాలములో హబ్షా రాజధాని అక్సోమ్. ఈ నగరము నేటి రాజధాని అయినా అదువా సమీపంలో గలదు. నేటి కూడ ఒక పవిత్రమైన పట్టణముగా అది కొనసాగుతూనే వస్తుంది. అక్సోమ్ నగరం ఆ కాలంలో ఒక పటిష్టమైన రాజధానిగా కొనసాగింది. ఆనాటి చక్రవర్తి పేరు జుహమా. వీరు ఎంతో న్యాయబద్ధులు, సామర్థ్యం గలవారు, శక్తివంతులు గల చక్రవర్తిగా గుర్తింపు పొందిరి. మొత్తానికి ముసల్మానులపై దౌర్జన్యము అధికమైనప్పుడు స్థోమత గలవారు హబ్షావైపు వలస వెళ్ళగలరని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు అనుమతినిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి ప్రకారం ప్రవకృత్వ 5వ సంవత్సరము రజబ్ మాసంలో 11 మంది పురుషులు, 4 గురు స్త్రీలు హబ్షా వైపు వలస వెళ్ళిరి. వారిలో ప్రముఖుల పేర్లు ఈ విధముగా గలవు. ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్, వారి శ్రీమతి రుక్యా బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్, జుబేర్ బిన్ అల్ అవామ్, అబూ ఉజైఫా బిన్ ఉత్బా, ఉస్మాన్ బిన్ మజ్‌వూన్, ముసఅబ్ బిన్ ఉమైర్, అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్, వీరి శ్రీమతి హజ్రత్ ఉమ్మే సల్మా. ఆశ్చర్యకర విషయమేమనగా, ప్రారంభ వలసవాదులలో అధికులు ఖురైష్ వంశానికి చెందిన ఉన్నత వర్గీయుల వారే గలరు. బలహీనులు చాల తక్కువ సంఖ్యలో గలరు. దీని ద్వారా మనకు రెండు విషయాలు తెలియుచున్నవి. మొదటి విషయము శక్తి సామర్థ్యములు గల వంశానికి చెందిన వారైనను ఖురైష్‌ల దౌర్జన్యాల నుండి వారికి కూడ రక్షణ లేకుండెను. రెండవ విషయమేమనగా, బలహీనులు ఉదాహరణకు బానిసలు, పేదల వంటి వారు ఆ సమయంలో వలస వెళ్ళే స్థోమతను కూడ కలిగి లేనంత దీన స్థితిలో ఉన్నారు. ఈ వలసవాదులు దక్షిణ దిశ వైపు ప్రయాణం చేస్తు షుఅయిబా ప్రాంతానికి చేరుకునే సరికి దైవానుగ్రహం వలన ఒక వ్యాపార నౌక హబ్షా వైపు వెళుటకు సిద్ధముగా గలదు. ఆ కాలములో అరబ్ దేశానికి షుఅయిబా ప్రాంతములో నౌకాశ్రయం గలదు. ఫలితముగా వీరందరు సురక్షితముగా ఆ నౌకలోనికి చేరుకోగానే నౌక ప్రయాణించ సాగింది. వారి వలసను గూర్చి ఖురైష్‌లకు తెలియగానే తమ చేతిలో నుండి వేట తప్పించుకున్నదని వారు ఉక్రోషంతో ఉగ్రూగుతలూగారు. (వారిని ఎక్కడి వెళ్ళకుండా అడ్డుకోసాగిరి. కాని వారు వారి కంటికి చిక్కకుండా వెళ్ళిపోయిరి) వారు వెంటనే ఆ వలసవాదులను పట్టుకొనుటకు వారిని వెంబడించిరి. కాని ప్రయోజనం లేకపోయెను. వారి మనుషులు సముద్రతీరం చేరుకునే సమయానికి నౌక అక్కడి నుండి బయలుదేరి చాలా సమయమైనది. అందుకని వారు పరాజయముతో, నిష్ప్రయోజకులుగా వెనుదిరిగి వచ్చిరి. హబ్షా చేరుకున్న తరువాత ముసల్మానులకు చాలా ప్రశాంతమైన జీవితం లభించింది. దేవుని దయతో ఖురైష్‌ల దౌర్జన్యాల నుండి వారికి విముక్తి లభించినది.

ఇబ్నే ఇస్‌హాఖ్ మరల ఇలా తెల్పిరి: హజ్రత్ అబూ సల్మా హబ్షా నుండి తిరిగి వచ్చిన తరువాత అబూతాలిబ్ వారికి ఆశ్రయమిచ్చిరి. ఈ విషయము తెలుసుకున్న బనూ మఖ్జూము వర్గీయులలో కొందరు అబూ తాలిబ్ వద్దకు వచ్చి నీవు నీ సోదరుని కుమారుడైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆశ్రయమిచ్చినావు. సరే బాగానే వుంది. కాని మా వర్గీయుడైన అబూ సల్మాకు ఎందుకు ఆశ్రయమిచ్చారని నిలదీసిరి. అందుకు అబూ తాలిబ్ అతడు నన్ను శరణువేడుకున్నాడు, పైగా అతడు నాకు వరసకు మేనల్లుడగును. ఒకవేళ నేను నా సోదరుని కుమారుడికి ఆశ్రయనివ్వనిచో, నా మేనల్లుడికి కూడ ఆశ్రయము నిచ్చేవాడిని కాను అని సమాధానమిచ్చెను. ఈ వృత్తాంతమును వీక్షించిన అబూ లహబ్ బనూ మఖ్జూమ్ వర్గీయులతో మీరు పదే పదే మా గౌరవనీయులైన పెద్దను బాధించుటకు ఏదో ఒక సమస్యను ఆసరగా చేసుకుంటున్నారు. మీ వ్యవహారం ఇలాగే కొనసాగినచో దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను, మేము వారి ప్రతి పనిలో వారికి సహకరించెదము, ఎంతగా అనగా చివరికి వారు అనుకున్నది సాధించేంత వరకు. కావున ఇలాంటి చర్యలను విడనాడుమని హెచ్చరించెను. అందుకు వారు (అబూ లహబ్‌ను ఉద్దేశించి ఇట్లనిరి). ఓ అబూ ఉత్బా! నీకు ఇష్టం లేని పనిని మేము తప్పకుండా వదిలి వేయుదుమని సంజాయిషి నిచ్చిరి. అబూ లహబ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా బనూ మఖ్జూమ్ వారికి సహకరించే వాడు. అందుకోసమే వారు అబూ సల్మా విషయంలో అబూ తాలిబ్‌పై ఒత్తిడి తెచ్చు విషయములో గాని వారిని బాధించు విషయంలో గాని వెనుకడుగు వేసిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సానుకూలముగా అబూలహబ్ సంభాషించినందున బహుశా అబూలహబ్ కూడ మనకు సహాయమందించునని భావించి అబూ తాలిబ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అనుకూలముగా వ్యవహరించుటకు ప్రోత్సహించు విధముగా కొన్ని పంక్తులను అబూ లహబ్‌కు వినిపించెను.

అయినా కూడ ఎలాంటి ప్రయోజనం లేకుండెను. అతడు వ్యతిరేకించుటలో దినదినము అభివృద్ధి చెందెను.

మరల ఇబ్నే ఇస్‌హాఖ్ ఇట్లనిరి: హజ్రత్ ఉమ్ముల్ మోమినీన్ హజ్రత్ ఉమ్మే సల్మా ఇలా ఉల్లేఖించిరి. నా భర్త అబూ సల్మా మదీనా వెళ్ళుటకు సంకల్పించుకొని తన ఒంటెను సిద్ధము చేయసాగెను. ఆపై నన్ను, నా ఒడిలో ఉన్న మా కుమారుడు సల్మా ను ఒంటెపై కూర్చుండ బెట్టుకొని ప్రయాణం ప్రారంభించెను. కొంత దూరం వెళ్ళాక బనూ మఖ్జూమ్ వర్గమునకు చెందిన కొందరు వ్యక్తులు మమ్ము చుట్టు ముట్టి ఉమ్మే సల్మా మా వర్గమునకు చెందినది. నీవు ఈమేను తీసుకొని గ్రామగ్రామము తిరుగటను మేము ఇష్టపడము, కావున ఈమేను మేము మీ వెంట పంపుటకు సిద్ధముగా లేమని అడ్డుకొనిరి. హజ్రత్ ఉమ్మే సల్మా మరల ఇలా తెల్పిరి. వారు ఆ విధముగా నాభర్తను నా నుండి దూరం చేశారు. మరోవైపు హజ్రత్ అబూ సల్మా వర్గీయులైన బనూ అబ్దుల్ అసద్ ప్రజలు ఈ విషయమును తెలుసుకొని ఆవేశంతో రగిలిపోయిరి. అందుకే వారు వచ్చి ఈ కుమారుడు అబూ సల్మాకు చెందిన వాడు కావున ఇతడిని మీ వర్గీయుల వద్ద ఉండనీయమని నా నుండి నా కుమారుడిని తీసుకొని వెళ్ళిరి. (ఉమ్మే సల్మాను వారి వర్గీయులు తమ వద్ద నిలుపుకోగా, అబూ సల్మా వర్గీయులు అతని కుమారుడిని తీసుకొని వెళ్ళిపోయిరి.) ఇలా నేను ఒంటరిగా మిగిలిపోయాను. ఆ విధముగా నేను ఒక సంవత్సరము వరకు జీవితం గడిపాను. ప్రతి రోజు నేను అబ్‌తహా ప్రాంతమునకు వెళ్ళి రోధించేదానిని. ఒక రోజు నా పిన్నాన కుమారులలో ఒకరు నేను రోధించుచుండగా నన్ను చూసి అతనిలో కనికరం కలిగెను. ఒకరోజు


అతడు నా వర్గీయులైన బనూ ముఘైరత్ వద్దకు వెళ్ళి మీరు ఈ అమాయకురాలిని తన భర్త, కుమారుడిని నుండి వేరుచేసి ఎందుకు వేదిస్తున్నారు, ఆమెను వదిలివేయుమని నచ్చజెప్పెను. అందుకు మా వర్గీయులు నన్ను నా భర్త వద్దకు వెళ్ళిపొమ్మని విడిచిపెట్టిరి. మరల హజ్రత్ ఉమ్మే సల్మా ఇలా తెల్పిరి. ఈ విషయము తెలుసుకున్న బని అబ్దుల్ అసద్ వారు నా కుమారుడిని నాకు తిరిగి ఇచ్చివేసిరి. ఆ తరువాత నేను నా ఒంటెను సిద్ధము చేసుకున్నాను. నా కుమారుడిని తీసుకొని ఆ ఒంటెపై ప్రయాణించ సాగితిని. నేను మదీనాకు వెళ్ళుచున్న తరుణంలో నాకు తోడుగా ఎవరు లేకుండిరి. నేను తన్ఈమ్ ప్రాంతమునకు చేరుకున్న తరువాత హజ్రత్ ఉస్మాన్ బిన్ అబూ తల్హా తారసపడిరి. ( వీరు ఆ సమయంలో ఇస్లాంలో చేరలేదు. వీరు హిజ్రి 6వ సంవత్సరములో ఇస్లాంను స్వీకరించిరి.) అతడు నన్ను ఓ ఉమ్మే సల్మా ఎక్కడికి వెళుచున్నావు? అని నన్ను ప్రశ్నించగా, నేను నా భర్త వద్దకు మదీనాకు వెళుచున్నానని సమాధానమిచ్చాను. అందుకు నీకు తోడుగా ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నించిరి. దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను. అల్లాహ్ మరియు నా కుమారుడు తప్ప మరేవరు నాకు తోడుగా లేరని సమాధానమిచ్చాను. ఇది విన్న ఉస్మాన్ ఇట్లనిరి. దేవుని ప్రమాణాపూర్తిగా తెల్పుచున్నాను. ఇలా ఒంటరిగా నేను నిన్ను వెళ్ళనివ్వను. నేను కూడ నీకు తోడుగా వస్తాను అని నా ఒంటే ముక్కు త్రాడును పట్టుకొని దానిని నడిపించసాగెను. హజ్రత్ ఉమ్మే సల్మా మరల ఇలా తెల్పిరి. దేవుని ప్రమాణపూర్తిగా తెల్పుచున్నాను. అరబ్ జాతులలో నేను వారిని మించిని సహృదయుడిని మరెక్కడా చూడలేదు. ఏదేని స్థావరమునకు చేరుకున్నచో ఒంటెను కూర్చోబెట్టి వారు ప్రక్కకు తప్పుకునే వారు, (అనేక చోట్ల బస చేసుకుంటూ వెళ్ళేవారు, ఏదేని చోట బస చేయదలచినచో వారు ఒంటెను కూర్చోబెట్టి ప్రక్కకు త్రప్పుకునే వారు.) నేను ఒంటెపై నుండి దిగ గానే దానిపై గల పల్లకిని దించి ఒంటెను చెట్టుకు కట్టేసేవారు. వారు వేరొక చెట్టు నీడలో విశ్రాంతి తీసుకొనుటకు వెళ్ళేవారు. మరల ప్రయాణించే సమయం వచ్చినచో ఒంటెను ప్రయాణంనకు సిద్ధము చేసేవారు, నేను దానిపై కూర్చోగానే వారు దాని ముక్కు త్రాడు పట్టుకొని నడిపించేవారు. ఈ విధముగానే మేము చివరికి మదీనా చేరుకుంటిమి. హజ్రత్ ఉస్మాన్ బిన్ అబూ తల్హా మదీనా సమీపంలోని ఖబా ప్రాంతములో గల బనూ అమ్రూ బిన్ ఔఫ్ వాసులను చూడగానే నాతో ఇట్లనిరి. ఓ ఉమ్మే సల్మా! నీ భర్త అబూ సల్మా ఇక్కడే ఉండి ఉంటాడు. నీవు దేవుని శుభములతో అతని వద్దకు చేరుకొనుము. ఆ తరువాత వారు వెనుదిరిగి వెళ్ళిపోయిరి.

హిజ్రి రెండవ సంవత్సరము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉషైరహ్ యుద్ధము కొరకు పయనమైనప్పుడు అబూ సల్మాను మదీనాకు అమీరు (ప్రధాన అధికారి) గా నియమించిరి.

ఉషైరహ్ యుద్ధమును గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) ఇలా వ్రాసిరి. జమాదిల్ ఊలా లో మక్కా వాసులైన ఖురైషులు విషయమును తెలుసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వలసచేసిన వారిలో నుండి కొందరితో మదీనా నుండి బయటకు వచ్చిరి. తమ అపస్థితిలో వరసకు తమ సోదరులైన అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ను అమీర్గా నియమించిరి. ఆ యుద్ధములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నో చోట్ల పర్యవేక్షణలు జరుపుతూ చివరికి సముద్రపు అంచున గల యన్బూఅలో గల ఉషైరహ్ ప్రాంతానికి చేరుకొనిరి. అక్కడ వారికి ఖురైషులు తారసపడకున్నను, అక్కడి వాస్తువులైన బనూ ముద్లిజ్ వంశీయులతో బనూ జమ్రా వర్గీయులతో చేసుకున్నట్లుగానే ఒక ఒప్పందమును కుదుర్చుకొనిరి. ఆ తరువాత తిరిగి మదీనా చేరుకొనిరి.

బనూ జమ్రాతో ముసల్మానులు ఈ క్రింది నిబంధనలతో ఒప్పందం కుదుర్చుకొనిరి. బనూ జమ్రా ముసల్మానులతో స్నేహపూర్వకముగా వ్యవహరించును. ముసల్మానులకు వ్యతిరేకముగా వారి ఏ శత్రువుతో కూడ జత కట్టదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు సహకరించమని వారిని పిలిచినప్పుడు వారు వెంటనే సహాయమునకు చేరుకొందురు. మరోవైపు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులతో కూడ వాగ్దానం చేయించిరి. అనగా ముసల్మానులు కూడ బనూ జమ్రాతో స్నేహపూర్వకముగా నడుచుకుంటారు. అత్యవసర సమయంలో వారికి సహాయమును అందించెదరు. ఈ ఒప్పందము లిఖించబడినది. ఇరు పక్షాల వారు అట్టి ఒప్పంద పత్రముపై సంతకాలు కూడ చేసినారు.

ఉహద్ యుద్ధములో ముసల్మానులకు కల్గిన నష్టాలను గూర్చి మరల సీరత్ ఖాతమున్నబీయీన్ సల్లల్లాహు అలైహి వసల్లంలో ఈ విధముగా వ్రాసి ఉన్నది. ఆ దుర్ఘటన అరబ్ దేశంలో గల వివిధ జాతులకు గతంలో కన్న ఎక్కువ స్థాయిలో పోరాడుటకు కావలసిన ఉత్సాహంను కల్పింపజేసింది. ఆ పరిణామంలోనే ఉహద్ యుద్ధము జరిగి చాలా కాలము కాకముందే, అనుచరుల గాయాలు పూర్తిగా తగ్గిపోక ముందే హిజ్రి 4వ సంవత్సరము మొహర్రమ్ మాసంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వ్యతిరేకముగా పోరాడుటకు అసద్ వర్గమునకు చెందిన నాయకుడు తులైహా బిన్ ఖువైలద్ మరియు అతని సోదరుడు సల్మా బిన్ ఖువైలద్ తమ ప్రాంత ప్రజలను ఏకం చేస్తున్న సమాచారం ఒక్కసారిగా మదీనాకు చేరుకున్నది. ఆ సమాచారం తెలియగానే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వార్త ఈ పరిస్థితులలో మదీనా వారికి తెలిసినచో జరుగే అపార నష్టాన్ని అంచనా వేసి వెంటనే 150 మందితో కూడిన ఒక మెరుపు దాడి చేయు ఒక సైన్యాన్ని సిద్ధము చేసి ఆ సైన్యానికి అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్ను సైన్యాధికారిగా నియమించి, వెంటనే పలుచోట్ల మెరుపు దాడులు చేస్తూ సాధ్యమైనంత త్వరగా బనూ అసద్ వారు వారి ప్రాంత ప్రజలలో ఇస్లాంకు వ్యతిరేకముగా శత్రుత్వమును వ్యాపింపజేయుటకు ముందు అక్కడి వెళ్ళి వారిని ప్రారదోలుమని ఆదేశించిరి. ఆ విధముగా అబూ సల్మా వేగంగా కాని చాలా గోప్యముగా మధ్య అరబ్ ప్రాంతానికి చేరుకొని ఖతన్లో ఉన్న బనూ అసద్ వరకు చేరుకొని, వారిని పట్టుకొనుటకు ప్రయత్నించిరి. కాని వారు ముసల్మానులను చూడగానే భయంతో పరుగిడుతూ అక్కడి నుండి పారిపోయిరి. అబూ సల్మా కొన్ని రోజులు అక్కడే ఉండి తిరిగి మదీనాకు చేరుకొనిరి. ఈ ప్రయాణం వలన అబూ సల్మాకు ఉహద్ యుద్ధములో ఏర్పడినా గాయాలు, చూడడానికి తగ్గిపోయినట్లుగా ఉన్నప్పటికి మరల దుష్ప్రభావము చూపినవి. వైద్యం, చికిత్స చేయించినా కూడ ప్రయోజనం లేకుండెను. చివరికి ఆ గాయాల వలన ఏర్పడిన అస్వస్థతతో ఎంతో వినమ్రతగల, విధేయత గల ప్రారంభకాలపు అనుచరుడు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరుడు మృతి చెందెను.






వారిని అల్ యసీరత్ అనే బావి నీటితో స్నానము చేయించిరి. అది ఆలియా ప్రాంతములో గల బనూ ఉమయ్య బిన్ జైద్ ఆధీనంలో ఉండెను. ఇస్లాంనకు పూర్వము ఆ బావి పేరు అల్ అబీర్ అని ఉండెను. కాని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దాని పేరును మార్చుతూ అల్ యసీరత్ అని నామకరణం చేసిరి. హజ్రత్ అబూ సల్మాను మదీనాలో సమాధి చేసిరి.

హజ్రత్ అబూ సల్మా మృతి చెందినప్పుడు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి తెరవబడి ఉన్న కన్నులను తమ చేతులతో మూసివేసిరి. వారి మరణం తరువాత ఈ విధముగా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! అబూ సల్మా ను క్షమించుము. అతనిని ఉన్నత స్థాయి, అత్యున్నత మార్గదర్శనము పొందినవారిలో గొప్పవారిగా చేయుము. వారి జ్ఞాపకార్థముగా ఉన్నవారిని నీవే సంరక్షించుము. ఓ సకల లోకాల సంరక్షకుడా! అతని క్షమించుము. మమ్ముకూడ (క్షమించుము). మరొక కథనములో ఇలా గలదు. హజ్రత్ అబూ సల్మా చివరి క్షణాలలో ఈ విధముగా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నా కుటుంబీకులకు అందరికన్న ఉత్తముడిని నా ఉత్తరాధికారిగా నియమించుము. ఈ దుఆ స్వీకరించ బడినది, ఫలితముగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మేసల్మాను వివాహమాడిరి.

హజ్రత్ ఉమ్మే సల్మా కుమారుడు ఇలా తెల్పినారు. హజ్రత్ అబూ సల్మా హజ్రత్ ఉమ్మే సల్మా వద్దకు వచ్చారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఒక హదీస్‌ను విన్నానని చెప్పిరి. ఆ హదీస్ ఫలాన, ఫలాన వాటి కన్న నాకు ప్రియమైనవి. హుజూర్ (స) ఇలా తెల్పిరి: ఏ వ్యక్తి అయినా ఏదైన కష్టము వాటిల్లినచో ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్ అని పఠించి ఈ విధముగా దుఆ చేయాలి. ఓ అల్లాహ్! నేను ఈ కష్టముకు ప్రతిఫలముగా నీ నుండి పుణ్యమును ఆశిస్తున్నాను. ఓ అల్లాహ్! నాకు ఇందుకు తగిన ప్రతిఫలమును అందించుము. అని దుఆ చేసినచో అల్లాహ్ తాలా తప్పకుండా ప్రతి ఫలమును అందించును. హజ్రత్ ఉమ్మేసల్మా ఇలా తెల్పిరి. హజ్రత్ అబూ సల్మా అమరుడైన సమయంలో నా మనస్సు అంగీకరించకున్నను నేను ఈ విధముగా దుఆ చేశాను. ఓ అల్లాహ్! నాకు హజ్రత్ అబూ సల్మాకు బదులు ప్రసాదించుము. ఆ తరువాత అబూ సల్మా కన్న ఉత్తములు ఎవరుంటారని ఆలోచించాను. వారు ఇలాంటి వారు కాదా! వారు అలాంటి వారు కాదా! అనగా వారు అనేక విశిష్టలకు ప్రత్యేకతలకు వారసులు కారా!. అయినా కూడ నేను ఆ దుఆను చేస్తూనే ఉన్నాను. ఉమ్మే సల్మా గడువు పూర్తి కాగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి నిఖా సందేశం వచ్చినది. ఈ విధముగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని వివాహం చేసుకొనిరి.

వివాహంను గూర్చి వివరిస్తూ హజ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు సీరత్ ఖాతమున్న బీయ్యిన్‌లో ఈ విధముగా తెల్పిరి. ఆ సంవత్సరము అనగా హిజ్రి 4వ సంవత్సరము షవ్వాల్ మాసంలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉమ్మే సల్మాను వివాహమాడిరి. ఉమ్మేసల్మా ఖురైష్ వంశీయులలో ఉన్నత కుటుంబానికి చెందినవారు. అంతకు ముందు అబూ సల్మాను వారు వివాహం చేసుకొనిరి. వారు ఎంతో వినమ్రత గల అనుచరులు, ఉమ్మే సల్మా గడువు పూర్తికాగానే, ఉమ్మే సల్మా చాలా వివేకవంతురాలు, మరియు పద్ధతి గలవారు అందుకే హజ్రత్ అబూబకర్ (రజి) గారికి వారిని వివాహం చేసుకోవాలనే ఆలోచన కలిగినది. కాని ఉమ్మే సల్మా తిరస్కరించిరి. చివరికి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వివాహామాడాలనే ఆలోచన వారికి వచ్చినది అందుకు గల కారణం. ఉమ్మే సల్మాలో స్వీయ విశిష్టతలతో పాటు ఒక ధర్మాశాస్త్రపు ప్రవక్తకు భార్య కావలసిన అర్హతలన్ని గలవు. పైగా వారు చాలా పేరుగాంచిన ఒక అనుచరుని భార్య. మరియు సంతానం గలవారు. అందువలన వారి కోసం ఒక ప్రత్యేకమైన ఏర్పాటు కావలసి ఉండెను. ఇవియే గాకుండా అబూ సల్మా బిన్ అబ్దుల్ అతద్ మరియు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే తల్లి పాలు త్రాగినందున సోదరులుగా భావించబడిరి. అందువలన ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వారి కుటుంబీకుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండేది. మొత్తానికి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమ్మేసల్మాకు వివాహా సందేశం పంపిరి. ముందుగా హజ్రత్ ఉమ్మే సల్మా కొన్ని కారణాల వలన వివాహా విషయమును ప్రక్కన పెట్టిరి. పైగా నాకు వయస్సు పైబడినదని వివరణ ఇచ్చారు. కావున నేను సంతానమునకు పనికిరాను అని భావించిరి. కాని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్దేశం వీటికి భిన్నముకావున చివరికి వారు వివాహాంనకు అంగీకరించిరి. వారి తరుపున వారి కుమారుడు తల్లి వైపు నుండి వలిగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వివాహాం చేసిరి. ముందుగా తెల్పినట్లు హజ్రత్ ఉమ్మే సల్మా గారు చాలా విశిష్టతలు గల వ్యక్తిత్వం గలవారు. ఎంతో మేథస్సు గలవారు. స్వచ్ఛత విశ్వాసంలో కూడ వారు ఎంతో ఉన్నత స్థాయిలో గలవారు. పైగా ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాను సారం ఎబిసీనియాకు వలస వెళ్ళిన వారిలో కూడ వీరు గలరు. మదీనా వలస వెళ్ళిన మహిళలలో కూడ వారు అందరి కన్న ముందు వరసలో ఉన్నారు. హజ్రత్ ఉమ్మేసల్మాకు చదువడం, వ్రాయడం కూడ వచ్చును. కావున ముసల్మానుల మహిళల శిక్షణలో ఒక ప్రత్యేక శ్రద్ధను కనబర్చిరి. అందువలనే హదీస్ పుస్తకాలలో అనేక ఉల్లేఖనములు వారివి గలవు. ఈ విధముగా వారి స్థాయి ప్రవక్త భార్యలలో రెండవ స్థానమును అనుచరులందరిలో 12వ స్థానమును కలిగి ఉండిరి.

అల్లాహ్ తాలా ఆయా అనుచరులందరికి గొప్పస్థాయిని అంతస్థులను అందించు గాకా! వారి సత్కార్యములను అనుసరించు అనుగ్రహమును మనకు కల్పించుగాకా! (ఆమీన్).

ఇప్పుడు నేను ఒక జనాజను గురించి తెలుపుతాను.

వారు రాజా నసీర్ అహ్మద్ గారు గలరు, వీరు జీవిత సమర్పితులు, ముబల్లిఘ్. మాజి నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజీయాగా బాధ్యతలు చేపట్టిరి. జులై 6వ తేది ఉదయం 11 గం॥లకు 80 సంవత్సరాల వయస్సులో తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ లో మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. చాలా సంవత్సరాలుగా వీరు అనారోగ్యముతో బాధపడుచుండిరి. 2012 నుండి వారి ఆరోగ్యము క్షీణించసాగెను. గత మూడు నెలల క్రితం వారికి బ్రేయిన్ హేమ్రేజ్ కావడం వలన మంచానికే పరిమితమయ్యారు. మే 7వ తేది 1938వ సం॥లో వారు బేరహ్ జిల్లా సర్గోదా ప్రాంతములో వీరు జన్మించిరి. అక్కడే వీరు ప్రాథమిక విద్యను అభ్యసించిరి. ఆ తరువాత 10వ తరగతి పూర్తి చేసి, లోహోర్‌లో నీటి పారుదల కార్యలయములో క్లర్క్‌గా ఉధ్యోగం చేసిరి. 1958లో తమ జీవితంను అంకితం చేసినారు. ఆ తరువాత జామిఆలో చేరి 1985లో విద్యాభ్యాసం పూర్తి చేసి షాహిద్ డిగ్రి పొందిరి. వీరి కుటుంబములో అహ్మదియ్యత్ వీరి తండ్రి రాజాగులాం హైదర్ ద్వారా వచ్చినది. పాకిస్తాన్‌లో వివిధ ప్రాంతాలలో వీరు మురబ్బిగా సేవలందించిరి. 2012 వ సంవత్సరములో వారు పదవి విరమణను పొందిరి. పవిత్ర ఖుర్‌ఆన్ పఠణము వీరికి చాలా ఇష్టము. ఎన్నడు అన్యారాధనకు పాల్పడకూడదు, ఖిలాఫత్‌తో సంబంధమును కలిగి ఉండాలి అని తమ సంతానమునకు పదే పదే తెలుపేవారు. వారు కూడ స్వయముగా తమ జీవితమును ఇందుకు అనుగుణముగానే గడిపిరి. అల్లాహ్ తాలా వీరిని కరిణించుగాకా! వీరి సత్కార్యములు , విశిష్టతలు వీరి సంతానమునకు ప్రసాదించుగాకా! (ఆమీన్).

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## వివాహ సంబంధముల గురించి పవిత్ర ఖుర్ఆన్, హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గౌ॥ ఖలీఫాల ఉపదేశములు

هُوَ الَّذِیۡ خَلَقَکُمۡ مِّنۡ نَّفۡسٍ وَّاحِدَۃٍ وَّجَعَلَ مِنۡہَا زَوۡجَہَا لِیَسۡکُنَ اِلَیۡہَا ۔

(అల్ ఆరాఫ్:190) అనగా మిమ్ములను ఒక ప్రాణము నుండి పుట్టించిన వాడే అతడు. అతడు ఆమె వైపు ఆకర్శింపబడుటకు దాని నుండే అతని జతను సృష్టించెను అతడు.

ఇదే విధముగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో మరో చోట ఇట్లు నుడివెను.

وَمِنۡ اٰیٰتِہٖۤ اَنۡ خَلَقَ لَکُمۡ مِّنۡ اَنۡفُسِکُمۡ اَزۡوَاجًا لِّتَسۡکُنُوۡۤا اِلَیۡہَا وَجَعَلَ بَیۡنَکُمۡ مَّوَدَّۃً وَّرَحۡمَۃً ۔

(అన్నూర్:22) అనగా మీరు తృప్తి పడుటకు వారి వైపు పోవలెనని అతడు మీ కొరకు మీలో నుండే మీ జతలను సృష్టించినది కూడ అతని సంకేతములలోనిది. అతడు మీ మధ్య ప్రేమానుగ్రహమును పుట్టించెను.

శ్రోతలారా! షాది అను పదమునకు అర్థము ఆనందము. వివాహ ఆలోచన తనలో సంతోషములు, ఆందములు కలిగిన వివిధ రంగులకు నిలయము. వివాహము ఒక పవిత్ర బాధ్యత కూడ జీవిత బండిని నడిపించుటకు వివాహము ఎంత ముఖ్యమైనది. అందుకే పిల్లలు జన్మించగానే తల్లిదండ్రులు వారి వివాహముల స్వప్నములు చూస్తూ వుంటారు. వాస్తవముగా మానవుని వంశ పెరుగుదల, నిజమైన పోషణ పద్ధతి ఈ కర్తవ్యమును నెరవేర్చుటలోనే గలదు.

కాని చరిత్రను చూచినచో మనకు తెలియుదేమనగా వివిధ కాలములలో అనాగరిక జాతులు ఈ ముఖ్యమైన కర్తవ్య ప్రాముఖ్యతను తగ్గించుటకు సాధ్యమైనంతగా కృషి చేసినవి. మానవత్వమును నాశనము చేయుటకు కారణమగు వివాహ పద్ధతలను జారీ చేసినవి. అందుకే ఇస్లాం వివాహము సమస్యలను చాలా వివరంగా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించెను. పవిత్ర ఖుర్ఆన్‌లో ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఈ ముఖ్యమైన కర్తవ్యమును నెరవేర్చుట గురించి ముస్లిం సమాజమునకే కాక మొత్తం మానవత్వానికి ఆదర్శవంతమైన, వివేకవంతమైన మహా గొప్ప బోధనలను నొసంగి అల్లాహ్ తఆలా ముస్లిం సమాజముపై పెద్ద ఉపకారము చేసెను. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను.

(అల్‌బఖరహ్ : 222)

وَلَا تَنۡکِحُوا الۡمُشۡرِکٰتِ حَتّٰی یُؤۡمِنَّ ؕ وَلَاَمَۃٌ مُّؤۡمِنَۃٌ خَیۡرٌ مِّنۡ مُّشۡرِکَۃٍ وَّلَوۡ اَعۡجَبَتۡکُمۡ

وَلَا تُنۡکِحُوا الۡمُشۡرِکِیۡنَ حَتّٰی یُؤۡمِنُوۡا ؕ وَلَعَبۡدٌ مُّؤۡمِنٌ خَیۡرٌ مِّنۡ مُّشۡرِکٍ وَّلَوۡ اَعۡجَبَکُمۡ ۔

అనగా విశ్వాసులగు వరకు విగ్రహారాధుకులైన స్త్రీలను వివాహమాడకుము. మీకు ఇష్టమైన విగ్రహారాధకులైన స్త్రీ కంటే, విశ్వాసి అయిన స్త్రీ మేలు.

వితంతువుల వివాహము గురించి అల్లాహ్ తఆలా ఇట్లు ఆదేశించెను.

(అన్నూర్ : 33)

అనగా మీ మధ్య నున్న వితంతువులకు వివాహము చేయించుము. మీ బానిస పురుషులు, స్త్రీలు మంచి నడవడి గల వారి వివాహములు కూడ చేయించుము. వారు బీదవారైనచో అల్లాహ్ వారిని తమ అనుగ్రహముతో ధనికులుగా చేయవచ్చును. అల్లాహ్ సర్వ వరప్రదాత, సర్వజ్ఞుడు.

ఈ రెండు సూక్తులలో అల్లాహ్ తఆలా వివాహ ప్రాథమిక సూత్రములను తెలిపెను. వీటిని పాటించినచో ప్రపంచములోని ప్రతి సమాజము శాంతి నిలయము కావచ్చును.

పవిత్ర ఖుర్ఆన్ ఈ సూక్తులతో మనకు వివాహ ప్రాముఖ్యత కూడ తెలియును. అందుకే ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రకటించిరి. అన్నికాహు మిన్ సున్నతి అనగా వివాహము నా పద్ధతి. ఇదే విధముగా వివాహ విజ్ఞానమును ప్రస్తావించుచు వారిట్లు ఉపదేశించిరి. "ఓ నవయువకుల సమూహమా! మీలో వివాహము చేసుకొను స్థోమతి కలిగినవారు వివాహము చేసుకోవలెను. ఎందుకనగా కనులు క్రింద యుండుటకు, లైంగిక పవిత్రతకు ఇది కారణమగును. మీలో స్థోమతి లేని వారు ఉపవాసముండవలెను. ఇది వారికి రక్షణ కవచమగును" (బుఖారి, ముస్లిం)

శ్రోతలారా! మానవ సమాజము ప్రారంభమైనప్పటి నుండి ఏదో ఒక రకంగా వివాహ భావము యున్నదను విషయము విధితమే. దీని వివిధ పద్ధతులు, రకాలు కనిపించును. వివాహము ఎందుకు చేసుకుంటారు, ఏ ఉద్ధేశమును దృష్టిలో యుంచుకొని వివాహము చేసుకోవాలో అమ్మాయి, అబ్బాయి, అమ్మాయి తల్లిదండ్రులు, అబ్బాయి తల్లిదండ్రులు అర్థము చేసుకొనుట అనివార్యము. అసలు ఒక దాని ఉద్ధేశము తెలియనప్పుడు దానిని సక్రమంగా ఉపయోగించలేడు. ప్రజల వద్ద ఎన్నో కాలముల నుండి ఎన్నో వస్తువులు యున్నవి. కాని అవి ఉపయోగములో లేకుండెను. ఎందుకనగా వాటి ఉపయోగం తెలియదు. ఎన్నో వస్తువుల గురించి మనకు తెలియదు. కానిప్పుడు ఆ వస్తువుల గురించి, వాటి లాభము తెలిసినందున ఆయా వస్తువుల ప్రాధాన్యత, ప్రాముఖ్యత మన దృష్టిలో పెరిగిపోయినది. ఇదే విధముగా వివాహ సమస్య గలదు. దీని గురించి కూడ మనకు తెలియనిచో మానవుడు దీని లాభములను పొందలేడు. కనుక వివాహ ఉద్ధేశముల గురించి గ్రహించినచో తెలియునదేమనగా దైవభక్తి పొందుట, మనసు, సంతాన రక్షణ, ఆధ్యాత్మిక, ప్రాపంచిక విషయములలో మేలు, సహకారము పొందుటయే వివాహ ఉద్ధేశము. ఈ ఉద్ధేశమును ఇస్లాం అర్థము చేసుకున్నంతగా మరే మతము అర్థము చేసుకోలేదు. వివాహము గురించి ఇస్లాం బోధించిన విషయములు, ప్రపంచమునకు చూపిన అందమైన చిత్రము మరెక్కడా కనిపించదు. కాని కాలము గడుచుచున్న కొద్ది నేటి ప్రగతి చెందిన సమాజములో ఈ ముఖ్యమైన కర్తవ్యమును నెరవేర్చుట గురించి అనేక రకాల దురాచారములు, లోపములు పుట్టుకొచ్చుచున్నవి. దురదృష్టవశాత్తు ముస్లిం సమాజము పవిత్ర ఖుర్ఆన్ ఇతర బోధనలను విస్మరించినట్లే వివాహము గురించి గల పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములను కూడ విస్మరించడం మొదలు పెట్టెను. తద్వారా సమాజములో అశాంతి పెరిగి కుటుంబముల సుఖము తగ్గినది. కాని అల్లాహ్ తఆలా మరో పెద్ద ఉపకారమేమనగా దేవుని ఆదేశములను ప్రపంచము విడిచిన ప్రతి కాలములో, భూమిపై అశాంతి, పీడనము వ్యాపించినప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రవక్తల ద్వారా తన బోధనలను ధృఢపరచును. ఈ కాలములో కూడ అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఇస్లాం మతమును ధృఢపరచెను. ముస్లిం సమాజ సంస్కరణ కొరకు వారు దివారాత్రులు శ్రమించిరి. మానవ జీవితమును శాంతియుతంగా మార్చుటకు జీవితములోని ప్రతి విభాగము గురించి పవిత్ర ఖుర్ఆన్ బోధనల వెలుగులో మానవజాతికి మార్గదర్శనం చేసిరి. ఒక ఉదాహరణను వారు తమ ఆచరణతో చూపించిరి. వివాహము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"వివాహములోని ఒక ఉద్ధేశమేమనగా వివాహము ద్వారా దైవ దాసులు జన్మించి అతన్ని ప్రార్థింతురు. అల్లాహ్ తఆలా నిర్ణయించిన రెండవ ఉద్ధేశమేమనగా పురుషులు తమ భార్యల ద్వారా, భార్యలు తమ భర్తల ద్వారా దుష్ట చూపు, దుష్కర్మల నుండి సురక్షితముగా యుందురు"

(చశ్మ మారిఫత్ పుట 279)


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوۡ تَقَوَّلَ عَلَیۡنَا بَعۡضَ الۡاَقَاوِیۡلِ ۔ لَاَخَذۡنَا مِنۡہُ بِالۡیَمِیۡنِ ۔ ثُمَّ لَقَطَعۡنَا مِنۡہُ الۡوَتِیۡنَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

**(12వ పేజి తరువాత )** అబుల్ ఖాసిం అని సంబోధించుమని హెచ్చరించెను. అందుకు ఆ యూదుడు వారి తల్లి దండ్రులు పెట్టిన పేరునే నేను పలుకెదను అని జవాబు ఇచ్చెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నవ్వి, ఇతను అనునది సమంజసమే. నా తల్లిదండ్రులు నాకు ముహమ్మద్ అని నామకరణం చేసినారు. కావున అతనికి ఇష్టమున్న పేరుతో సంబోధించ నివ్వమని, అతనిపై కోపమును ప్రదర్శించకుమని తమ అనుచరులకు సూచించిరి.

హుజూర్ (స) ఏదేని పని పై బయటకు వెళ్లినప్పుడు ప్రజలు వానిెంరి దారికి అడ్డుగా నిలబడి తమ అవసరాలను, సమస్యలను చెప్పుకునేవారు. వారి అవసరాలను, సమస్యలను చెప్పుకునే వరకు వారు (స) అక్కడే నిలబడి ఉండేవారు. వారు మాట ముగించిన తరువాత అక్కడి నుండి ముందుకు వెళ్ళేవారు. కొందరు కరచాలనం చేయుచు హుజూర్ (స) చేతిని చాలా సమయం వరకు అలాగే పట్టుకునేవారు. ఇది సరైన పద్దతి కాకపోయినను, వారు చేయు పనిలో ఆటంకము కలుగుచున్నను వారు ఏనాడు కూడ తమ చేతిని విడిపించుకోలేదు. వివిధ రకాల వ్యక్తులు వారి వద్దకు వచ్చి తమ సమస్యలను, అవసరాలను చెప్పుకునేవారు. కొన్ని సందర్భాలలో అడుగు వారి అవసరాల దృష్ట్యా ఏదైనా ఇచ్చినచో అత్యాశతో ఇంకా అడుగేవారు. అయినను వారు అతని కోరికను తీర్చేవారు. కొన్ని సార్లు కొందరు ఎన్ని సార్లు అడిగినను వారికి ఎంతో కొంత ఇచ్చేవారు. సద్గుణ వంతునిగా కనిపించిన వ్యక్తికి అతని అవసరం మేరకు ఇచ్చి నీవు అల్లాహ్‌నే నమ్ముకొనినచో ఎంత బాగుండునని మాత్రమే అనేవారు. ఒకసారి ఒక గుణవంతుడైన అనుచరుడు అతరుగా తన అవసరాల కొరకు బలవంతముగా వారిని నగదు అడిగెను. వారు అతని కోరికను పూర్తి చేసి తుదకు ఇట్లనిరి. మానవుడు అల్లాహును నమ్ముకొనుటయే ఉత్తమమైన స్థానము. ఆ అనుచరునిలో విశ్వాసవము గౌరవముండెను. తీసుకున్నది గౌరవము వలన తిరిగి ఇవ్వలేదు. కాని భవిష్యత్తు గురించి అతడిట్లనెను. ఓ రసూలుల్లాహ్! ఇది నా అంతిమ విషయము. ఇక ముందు ఏ స్థితిలో నైనను నేను ఎవ్వరితో ఏమి అడగనని తెలిపెను. ఒకసారి భీకర యుద్ధము జరుగుచుండెను. బల్లెములు విసరబడచుండెను. ఖడ్గములు విరిగి పడుచుండెను. ఇసుక రాలనట్టి విధముగా యుద్ధము జరుగుచుండెను. సైనికుడు మరో సైనికుడిపై దాడి చేయుచుండెను. ఆ అనుచరుడు కూడ శత్రువుల సమూహాము మధ్య ఇరుక్కొని ఉన్నప్పుడు అతని కొరగా జారి పడిపోయెను. పాదాచారి అయినా స్వపక్షములోని మరో సైనికుడు సేనాపతి క్రిందికి దిగినచో నష్టము వాటిల్లుననే ఉద్ధేశముతో ఆ కొరడాను వారి చేతికి అందించుటకు వంగి తీయబోయెను. ఆ అనుచరుడు ఆ సైనికుడిని చూసి ఇట్లనెను. ఓనా సోదరుడా! నీకు అల్లాహ్ ప్రమాణము. ఆ కొరగాను నీవు ముట్టుకొనకుము అని వారించి వారే స్వయముగా గుర్రమును దిగివచ్చి కొరడాను తీసుకొని అతనితో ఇట్లనెను. నేను ఎవరితో ఏమి అడుగనని రసూలుల్లాహ్ సల్లల్లాహు నఅలైహి వస్లలంనకు వాగ్ధానము చేసినాను. నీవు నాకు కొరడా తీసి ఇచ్చినచో నేను కొరడా తీసి ఇవ్వమని నిన్ను అడుగకున్నను నిస్సందేహముగా పరిస్థితిని బట్టి అది సహాయమును కొరినట్లే అవుతుంది కదా! తద్వారా నేను నా వాగ్ధానమును భంగపర్చిన వాడినయ్యేవాడిని. ఇది రణ రంగమైనను నా పనిని నేను చేసుకొనెదను.

**న్యాయము:-**

ప్రపంచములో ఎక్కడా కనిపించని నీతి, నిజాయితి వారిలో కనిపించేది. సాన్నిధ్యము, సిఫారస్సుల స్వీకరణ లక్షణములు అరబ్బులలో సాధారణ వ్యాధిగా ఉండేవి. అరబ్బులే గాకా నేటి నాగరికత గల దేశాలలో కూడ పెద్దలను శిక్షించుటకు వెనుకంజ వేయుదురు. కాని పేదలను నిస్సంకోచముగా శిక్షించెదరు. ఒకసారి వారి వద్దకు ఒక వ్యాజ్యము వచ్చెను. ఒక పెద్దింటి మహిళ మరొకరి నగదును దొంగిలించినది. వ్యాజ్యము నిజనిర్ధారణకు వచ్చిన తరువాత ఒక గౌరవనీయ కుటుంబము అవమానమునకు గురి అవుచున్నదని అరబ్బులలో ఉత్కంఠం నెలకొనెను. కావున ఆ మహిళను క్షమించమని రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంను విన్నపించాలనే నిర్ణయానికి వచ్చిరి కాని ఇందుకు ఎవరు సాహసించలేరు. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఆప్తుడైన ఉసామా బిన్ జైద్‌ను ప్రజలు ఈ కార్యము కొరకు ఎన్నుకొని, ఆ మహిళ విషయములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సిఫారిస్సు చేయాలని బలవంతము చేసిరి. అందుకు ఉసామా (రజి) రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట ప్రారంభించగానే వారి ముఖములో కోపము బహిర్గతమయ్యేను. వారిట్లనిరి. ఉసామా! ఏమనుచున్నావు? గత జాతులు పెద్దలను క్షమించి పేదలను శిక్షించినందుకే నాశనమైనవి. ఇస్లాం ఇలాంటి విషయాలను అనుమతించదు. నేనిలా చెయ్యలేను. అల్లాహ్ ప్రమాణము! ఒకవేళ నా కూతురు ఫాతిమా కూడ ఇటువంటి నేరముచేసినచో నేను ఆమెను కూడ శిక్షించుటకు వెనుకాడను అని సమాధానమిచ్చిరి.

వారి జీవిత చరిత్రలో ఇలాంటి మరొక సంఘటన మనకు లభిస్తుంది. బదర్ యుద్ధములో హజ్రత్ అబ్బాస్ (రజి) బంధించ బడినప్పుడు వారి మూలుగుతో హుజూర్ (స) నకు బాధ కలిగేది. కాని అనుచరులు హుజూర్ (స) బాధను చూసి హజ్రత్ అబ్బాస్ (రజి)ను బంధించిన తాళ్ళను వదులు చేసిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయం తెలియగానే వారిట్లనిరి. నా బంధువులున్నట్లు ఇతరులకు కూడ బంధువులు ఉన్నారు. నా చిన్నాన అబ్బాస్ (రజి) తాళ్ళను బిగించుము లేదా ఇతర ఖైధీలందరి తాళ్ళను వదులు చేయుమని అనుచరులకు సూచించిరి. రసూలే కరీం సల్లల్లాము అలైహి వసల్లం బాధను గమనించి అనుచరులు ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మేము గట్టి పహారా ఇచ్చెదము. మరియు ఖైధీలందరి తాళ్ళను కూడ వదులు చేయుదుము. ఈ విధముగా ఖైధీలందరి తాళ్ళను విప్పివేసిరి.

యుద్ధ రంగములో కూడ హుజూర్ (స) న్యాయమును పాటించేవారు. ఒకసారి హుజూర్ (స) సమాచార సేకరణ కొరకు కొంతమంది అనుచరులను మక్కాకు పంపిరి. వారు మక్కాలోని ఖానా కాబా వద్ద సంచరిస్తుండగా కొందరు శత్రువులు వారికి తారసపడిరి, అందుకు వారు శత్రువులు తమను గుర్తించారు కాబోలు అనే సందిగ్ధములో పడి ఒకవేళ వీరు వెళ్ళి మక్కావాసులకు మనగురించి తెలిపినచో వారు మనపై దాడిచేసి మనలను హతమార్చేదరని భావించి ఆ శత్రువులపై వీరు దాడి చేసి వారిని హతమార్చిరి. ఆ తరువాత త్వరత్వరగా అనుచరులు మదీనా బయలుదేరిరి. వీరు మదీనా చేరుకున్న వెంటనే మక్కా నుండి ఒక బృందం పిర్యాధుతో మదీనా చేరుకున్నది. మక్కా పరిసర ప్రాంతాలలో మా ఇద్దరు వ్యక్తులను మీవారు హత్యచేశారని తెల్పిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా పరిసర ప్రాంతాలలో మీరు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను హింసించలేదా? వారిని మీరు ఎప్పుడు గౌరవించారు కనుక మీకు ఇప్పుడు గౌరవమును కల్పించాలని ఆశిస్తున్నారని ఎదురు ప్రశ్న వేయకుండా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును వారితో పొరపాటు జరిగింది. మక్కా పరిసర ప్రాంతములో సురక్షితముగా ఉన్నామనే భావనతో బహుశా మీ వారు ప్రతిఘటణ చేయకపోవచ్చును. కావున జరిగిన

పొరపాటుకు తప్పకుండా వారి వారసులకు పరిహారం అందించబడునని సమాధానమిచ్చిరి. అరబ్బుల ఆచారము మేరకు హతుల వారసులకు పరిహారము అందించిరి.

**మనోభావాలను గౌరవించుట:-**

స్వంత వారితోపాటు ప్రత్యర్థుల మనోభావాలను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవించేవారు. ఒక సందర్భమున ఒక యూదుడు వారి వద్దకు వచ్చి ఇట్లు ఫిర్యాదు చేసెను. అబూబకర్ (రజి) ఇట్లని నా హృదయమును గాయపర్చెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణముతో నేను అనునదేమనగా అల్లాహ్ మూసా అలైహిస్సలాం కంటే గొప్ప స్థానము వారికి ప్రసాదించెను. ఈ మాట విని నాకు బాధ కలిగెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ (రజి)ను పిలిపించి విషయమేమిటని వారినడిగిరి. హజ్రత్ అబూబకర్ (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! ఇతను మొదలుపెట్టి ఇట్లనెను. నేను మూసా (అ) ప్రమాణముగా చెప్పునదేమనా వారికి అల్లాహ్ సర్వ సృష్టిపై ప్రధాన్యత ప్రసాదించెను. అప్పుడు నేను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణముతో నేను అనునదేమనగా అల్లాహ్ మూసా అలైహిస్సలాం కంటే గొప్ప స్థానమును వారికి ప్రసాదించెనంటిని. వారిట్లనిరి.. అలా అనకూడదు. ఇతరుల మనోభావాలను గౌరవించవలెను. నాకు మూసా (అ) పై ప్రాధాన్యత నివ్వకుము. వారు తమను మూసా(అ) కంటే గొప్ప కాదని భావించలేవారని కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నకు అల్లాహ్ మూసా (అ) పై ప్రాధాన్యత ప్రసాదించారను వాక్యములో యూదుల హృదయాలు గాయపడినవని అర్థము.

**పేదల పట్ల సానుభూతి, వారి మనోభావాలను గౌరవించడం:-**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పేదల ఉన్నతికి, సమాజములో వారికి తగిన గుర్తింపు ఇచ్చుటకు సదా కృషి చేసేవారు. వారొక సారి కూర్చొని వుండగా ఒక ధనవంతుడు వారి ముందు నుండి వెళ్ళెను. ఇతని గూర్చి నీ అభిప్రాయమేమిటని ఒక సహచరున్ని అడిగిరి. అతడట్లెనెను. ఇతడు గౌరవనీయుడు, ధనికులలోని వాడు, ఏ యువతిని వివాహమాడదలచినా అతని విన్నపము స్వీకరించబడును. ఎవరి పట్ల సిఫారసు చేసినను అతని సిఫారసు అంగీకరించబడును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఈ మాట విని మౌనముగా వుండిపోయిరి. తర్వాత మరో పేద, అసహాయ వ్యక్తి వెళ్ళెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతని గురించి నీ అభిప్రాయమేమిటని ఆ సహచరున్ని అడిగిరి. అతడిట్లనెను. ఓ రసూలుల్లాహ్ ! ఇతడు నిరుపేద వ్యక్తి. ఏ యువతితో వివాహమాడదలచినను అతడి విన్నపము తిరస్కరించబడును. సిఫారసు చేసినను నిరాకరించబడును. ఇతను ఏమైనా చెప్పదలచినను ఇతని మాటలను ఎవరు వినరు. ఇది విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. మొత్తం ప్రపంచమును స్వర్ణములతో నింపినను ఈ వ్యక్తి దాని కంటే ఎక్కువ విలువగల వాడు.

**(బుఖారి కితాబు ర్రిఖాఖ్ బాబ్ ఫస్లుల్ ఫఖ్ర్).**

ఒక బీద మహిళ మస్జిద్‌ను శుభ్రము చేసేది. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నకు ఆ మహిళ కొన్ని రోజులుగా కనిపించక పోయేసరికి, ఆ మహిళకు ఏమైనది కనిపించడం లేదని హుజూర్ (స) అనుచరులను అడిగిరి. అందుకు అనుచరులు ఆ మహిళ చనిపోయినదని సమాధానమిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ చనిపోయిన విషయం నాకు ఎందుకు చెప్పలేదు. నేను కూడ అంత్యక్రియలలో పాల్గొనేవాడిని కదా? ఆమే నిరుపేద అయినందున మీరు చిన్న చూపు చూపినారా? ఇలా చేయడం సమంజసం కాదని, ఆమే సమాధి ఎక్కడ ఉన్నదో నాకు తెలుపమని కోరిరి. ఆ తరువాత నుండి వారు ప్రతిరోజు ఆమే సమాధి వద్దకు వెళ్ళి ఆమే కొరకు ప్రార్థన చేసేవారు.

**(బుఖారి కితాబుస్సలాత్ బాబ్ కన్సుల్ మస్జిద్).**

మరొక సందర్భములో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. అనేకులు చెదిరిపోయిన వెంట్రుకలతో ఉంటారు. వారి శరీరము మట్టితో మలినమై ఉండును. వారు ప్రజలను కలుసుకొనుటకు వెళ్ళినచో ప్రజలు తమ తలుపులు మూసుకొందురు. కాని అటువంటి వారు అల్లాహ్ ప్రమాణము చేసినచో అల్లాహ్ వారి గౌరవార్థము వారి ప్రమాణమును పూర్తి చేయును.

**(ముస్లిం సంపుటి 2, కితాబుల్ బిర్ర్ వస్సలహ్ బాబ్ ఫజ్లుజ్జుఅఫా)**

గతములో బానిసలుగా జీవతము గడిపి ఆ తరువాత ఇస్లాంను స్వీకరించిన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కొందరు నిరుపేద అనుచరులు ఒకసారి ఒక చోట కూర్చొని వుండగా, వారి ముందు నుండి అబూసుఫ్యాన్ వెళ్ళెను. ఆ అనుచరులు అతని ముందు ఇస్లాం విజయములను గూర్చి ప్రస్తావించ సాగిరి. ఈ ప్రస్తావన ఆలకించిన హజ్రత్ అబూబకర్ (రజి) వారు ఖురైషుల నాయకుడిని అవమాన పర్చినట్లుగా భావించి వారితో మీరు ఖురైషుల నాయకుడిని వారి అధికారిని ఈ విధముగా అవమానించెదరా? అని సంబోధించి, రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఇదే విషయమును ఫిర్యాదు చేసిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ అబూబకర్! బహుశా నీవు ఆ ప్రత్యేక దైవ దాసులను అసంతృప్తికి గురి చేసితివేమో? ఒకవేళ వారు అసంతృప్తికి గురి అయినచో అల్లాహ్ కూడ నీతో అసంతృప్తికి గురి అగునని తెల్పిరి. ఈ విషయమును ఆలకించిన హజ్రత్ అబూబకర్ (రజి) వెంటనే లేచి నిలబడి వారి వద్దకు తిరిగి వచ్చి ఇట్లనిరి. ఓనా సోదరులారా! నా మాటతో మీరు అసంతృప్తి చెందినారా! అని అడిగి తెలుసుకోగా, ఆ నిరుపేద అనుచరులు ఓ మా సోదరుడా! మేము అసంతృప్తికి గురి కాలేదు అని సమాధానమిస్తూ అల్లాహ్ మీ తప్పును క్షమించుగాకా! అని దుఆ చేసిరి. **(ముస్లిం కితాబుల్ ఫజాయిల్ బాబ్ మిన్ ఫజాయిల్ సల్మాన్ వ సుహైబ్ వ బిలాల్ రజియల్లాహు అనుహుం)**

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పిస్తూ వారికి తారసపడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం"***

**నూరుల్ ఇస్లాం వేళలు**
ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు
ప్రతి శుక్రవారము సెలవు
టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131
ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యాను గూర్చి వివరములు తెలుసుకోగలరు.
web: www.alislam.org,
www.ahmadiyyamuslimjamaat.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 16 AUG 2018 Issue No. 33**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.

**ఉత్తమ గుణములు:–**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతి సాధారణ స్వభావము గలవారు. ఏదేని ఆపద వచ్చినచో నిరుత్సాహపడేవారు కాదు. ఏదేని కోరిక వలన హద్దులు దాటి ప్రభావితం అయ్యేవారు కాదు. వారు జన్మించక ముందే పితృవియోగం కాగా బాల్యములోనే తల్లి చనిపోయినది. ఆరంభ 8 సంవత్సరాలు తాతా గారి సంరక్షణలో గడిపిరి. ఆ తరువాత తమ చిన్నాన్న అబూతాలిబ్ సంరక్షణలో చేరిరి. చిన్నాన్న రక్త సంబంధీకుడు. తాతా చనిపోతు వారి కుమారుడైన అబూతాలిబ్‌కు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చిఒక ప్రత్యేక ఆదేశమును కూడ చేసియుండిరి. కనుక వారు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆప్యాయముగా, శ్రద్ధగా చూసుకునేవారు. కాని చిన్నమ్మలో ఆ అనురాగం, కుటుంబ బాధ్యత లేకుండెను. ఏదేని తినుబండారము ఇంట్లోకి తెచ్చినచో ముందుగా ఆమే తన పిల్లలకు ఇచ్చుకునేవారు. అయినా ఈ విషయమును రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఏనాడు పట్టించుకోలేదు. చిన్నాన ఇంట్లోకి రాగానే విలపించడం గాని, మరే విధమైన పిర్యాధులు గాని చేసేవారు కారు. వారి పిల్లలు ఏమైన తినుబండారములు తినుచున్నచో వీరు మాత్రము ఒక ప్రక్కకు గౌరవముగా కూర్చొని ఉండేవారు. కాని చిన్నానయే ప్రేమ వలన, వారిపై గల బాధ్యత వలన వారిని ఎత్తుకొని నా ఈ కుమారుడిని కూడ పట్టించుకొనుమని భార్యతో అనేవాడు. ఇలా ప్రతిరోజు జరిగేది. కాని చుట్టు ప్రక్కల వారు మాత్రం ఏ రోజు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎలాంటి పిర్యాధు చేయలేదని, ఏనాడు కూడ బాధను వ్యక్తపర్చలేదని, ఏ విషయములో విసుగించలేదని, తన చిన్నాన కుమారులతో వైరమును పెంచుకోలేదని సాక్ష్యమిచ్చేవారు. తరువాత జరిగిన పరిణామాలలో హజ్రత్ అలి(రజి)ను , హజ్రత్ జాఫర్ (రజి) తన సంరక్షణలో తీసుకొని వారి ఉన్నతికి ఎంతటి కృషి చేశారో వారి తదుపరి జీవిత ఘట్టాల ద్వారా స్పష్టమగుచున్నది.

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక జీవితము కూడ చాలా కఠినముగానే గడిచినది. వారు పుట్టక ముందే తండ్రి, ఆ తరువాత బాల్యంలో తల్లి, ఆ తరువాత తాతా, ఒకరి తరువాత మరొకరు మృతి చెందిరి. వివాహమాడిన తరువాత పిల్లలు కూడ వరసగా చనిపోయిరి. తదుపరి కాలంలో ఒక భార్య తరువాత మరొక భార్య కూడ మరణించెను. వీరిలో విశ్వాసురాలిగా, గొప్ప సేవకురాలిగా ఉన్న భార్య హజ్రత్ ఖదీజా (రజి) కూడ గలరు. కాని ఈ కష్టాలన్ని వారు ఎంతో ఆనందముగా భరించిరి. ఈ దు:ఖముల వలన వారు ఎన్నడు నిరాశ చెందలేదు. వారిలో గల ఉత్సాహ భరిత స్వభావమును ఎన్నడు చెదరనివ్వలేదు. అంతరంగిక గాయాలు కన్నీరు ద్వారా బహిర్గతము కాలేవు. అందరిని చిరునవ్వుతో పలకరించేవారు. చాలా అరుదుగా ఏదో ఒక సందర్భమున తన బాధను వ్యక్తపరచే వారు. ఒకసారి ఒక మహిళ తన కుమారుని సమాధి వద్ద రోదించుచుండెను రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్ళుచూ ఇట్లనిరి? ఓమహిళ! సహనం పాటించుము. అల్లాహ్ అభీష్టం ప్రతి ఒక్కరిపై కొనసాగును. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎవరో ఆ మహిళకు తెలియనందున ఆమే ఇట్లు ఎదురు సమాధానమిచ్చెను. నా కుమారుడు మరణించినట్లు నీ కుమారుడు మరణించినచో సహనం ఎలా భరించెదరో తెలిసి వచ్చేది అని అనెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరు కాదు ఏకముగా నా ఏడుగురు సంతానం మృతి చెందినారని తెలిపి అక్కడి నుండి వెళ్ళిపోయిరి. అటువంటి సందర్భములలో తన గత ఆపదలను రసూలే కరీం సల్లల్లాము అలైహి వసల్లం ఎప్పుడో ఒకసారి ప్రస్తావించేవారు. కాని మానవజాతి సేవలో ఎన్నడు నిర్లక్ష్యం చేయలేదు. వారి చిరునవ్వులో కూడ ఎక్కడా తేడా రానివ్వలేదు.

**సహనము:–**

హుజూర్ (స) లో గొప్ప సహనము ఉండేది. అల్లాహ్ వారికి రాజ్యాధికారములు ప్రసాదించిన తరువాత కూడ ప్రతి ఒక్కరి మాటను వినేవారు. ఇతరులు కఠినముగా మాట్లాడినా మౌనముగా ఉండి, నిర్మలముగా సమాధానమిచ్చేవారు. ముస్లిములు వారిని పేరుతో గాకుండా ఆధ్యాత్మిక స్థాయినిచ్చి ఓ రసూలుల్లాహ్! అని సంబోధించేవారు. ఇతర మతస్తులు ఆసియా ఆచారము ప్రకారము వారి గౌరవము, మర్యాద వలన ముహమ్మద్ బదులు అబుల్ ఖాసిమ్ అని సంబోధించేవారు. (అబుల్ ఖాసిమ్ అనగా ఖాసిమ్ తండ్రి అని అర్థం. ఖాసిం వారి కుమారుని పేరు) ఒకసారి ఒక యూదుడు మదీనా వచ్చి వారితో వాదన మెదలు పెట్టెను. మధ్య మధ్యలో ఓ ముహమ్మద్! ఓ ముహమ్మద్ ! ఈ విషయము ఇలా కాదు, ఆ విషయం అలా కాదు అని పదే పదే సంభాసించుచుండెను. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి అట్టి పిలుపుకు అసంతృప్తి వ్యక్తపర్చక అతని ప్రశ్నలకు సమాధానమిచ్చుచుండిరి. కాన తీఇఅనుచరులు అతని ఈ అమర్యాదను చూసి అందోళన చెందుచుండిరి. తుదకు ఒక అనుచరుడు భరించలేక యూదునితో ఇట్లనెను. జాగ్రత్త! రసూలుల్లాహ్ అని సంబోధించడం రానిచో చివరికి **(10 వ పేజీలో చదువుము. )**

**124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz